www.citytimesnews.com

# సిటీ టైమ్స్

తెలుగు దినపత్రిక

Hyderabad | Adilabad | Rangareddy | Nalgonda | Medak | Mahaboobnagar | Karimnagar | Warangal | Khammam | Nizamabad

సంపుటి - 26 | సంచిక - 35 | హైదరాబాద్ | బుధవారం | తేదీ: 04.02.2026 | పేజీలు 8 | వెల రూ.3 | epaper.citytimesdaily.com

## ఢిల్లీలో కలకలం

- 15 రోజుల్లో 800 మంది అదృశ్యం
- పోలీస్ అధికారిక గణాంకాలు
- మూడింట రెండు వంతుల మంది మహిళలు, బాలికలే
- సగటున ప్రతిరోజూ 54 మంది ఆచూకీ గల్లంతు

2లో..

## టైఫాయిడ్ రక్కసి

- దేశంలో ప్రతీ 5 మరణాల్లో ఒకటి మన రాష్ట్రంలోనే..!
- 2023లో దేశంలో 1,075 మంది మృతి
- అందులో 202 మరణాలు ఒక్క తెలంగాణలోనే.. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా రిపోర్టు విడుదల

2లో..

# కాంగ్రెస్‌లో 'బీఫామ్' సెగలు

- హస్తం పార్టీలో టికెట్ల లొల్లి
- బీ-ఫామ్‌ల పంపిణీలో ముదిరిన ముఠా తగాదాలు
- రాష్ట్రవ్యాప్తంగా మిన్నంటిన నిరసనలు
- గాంధీ భవన్ ముట్టడి
- అభ్యర్థుల మార్పుపై ఆందోళన
- రోడ్డెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు
- ఎక్కడ చూసినా నిరసనలే!
- టికెట్ రాలేదని ఆత్మహత్యాయత్నం
- హస్తం నేతల్లో అసమ్మతి జ్వాలలు

9లో..



**తెలంగాణ నెట్‌వర్క్, సిటీ టైమ్స్**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బి-ఫామ్ కేటాయింపుల వ్యవహారం తీవ్ర ఉత్కంఠకు, పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు, వారి అనుచరులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ప్రధానంగా కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి చేయి దాటిపోయింది.రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ నిరసనలకు ప్రధాన కేంద్రంగా మారింది. టికెట్లు దక్కని నేతల అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాలు చేపట్టారు. కార్యాలయం గేట్లు మూసివేసి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో కార్యకర్తలు లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో తోపులాటలు జరిగాయి.

జనగామలో ఇక్కడ పొన్నాల లక్ష్మయ్యకు టికెట్ నిరాకరించడంపై ఆయన అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు, ప్లకార్డులతో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎల్బీనగర్లో టికెట్ ఆశించిన మధుయాష్కీ గౌడ్ వర్గీయులు, ఇతర ఆశావహుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. స్థానిక నేతలు తమకు అన్యాయం జరిగిందని రోడ్లపై బైఠాయించారు. పటాన్‌చెరులో ఇక్కడ నీలం మధుకు టికెట్ ఇచ్చి మళ్ళీ వెనక్కి తీసుకోవడం (లేదా మార్పులు చేయడం) వంటి పరిణామాల వల్ల తీవ్ర గందరగోళం నెలకొంది. ఆయన అనుచరులు ఆందోళనలకు దిగారు. నాంపల్లి / ఉప్పల్లో ఈ నియోజకవర్గాల్లో కూడా అభ్యర్థుల మార్పు లేదా బిఫామ్ పంపిణీలో జాప్యంపై స్థానిక కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు.

**జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి**

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు.

# మా సహనమే గెలిపించింది

- ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నాం
- ప్రధాని నరేంద్ర మోదీ
- అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రకం
- దేశంలో పారిశ్రామిక వృద్ధి బలోపేతం
- ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనం

8లో..



**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు.

## బడ్జెట్ పై ప్రతిపక్షాలది తప్పుడు ప్రచారం



**హైదరాబాద్, సిటీ టైమ్స్**


ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్ 2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.

8లో..

## చట్టాలను పాటించకపోతే.. దేశం నుంచి వెళ్లిపోండి

- మెటాపై సుప్రీం ఆగ్రహం
- మా దేశ గోప్యతతో ఆడుకోలేరు
- డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవద్దు
- దీనికి మేం అనుమతించం

2లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు.

## నా భార్య ధైర్యవంతురాలు

- ఎందుకు ఆత్మహత్య చేసుకోండి దేవునికి తెలియాలి
- నాకు ఎలాంటి సమాచారం లేదు
- మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు

2లో..



## భద్రాచలంపై పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం

- అధ్యయనం చేసేందుకు కమిటీ!
- వరదలను అంచనా వేయడానికి అధ్యయనం
- తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘ నిరసనలు
- పదే పదే చేసిన అభ్యర్థనల తర్వాత
- మునిగిపోయే అవకాశాన్ని అధ్యయనం

8లో..



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా వర్షాకాలంలో గోదావరిలో నీరు స్వేచ్ఛగా ప్రవహించదని, భద్రాచలం ఆలయం, పట్టణం ముంపునకు దారితీస్తుందని తెలంగాణ ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తోంది.

# రిక్రూట్‌మెంట్ జీరో

- మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి
- ముక్కు నేలకు రాయాల్సిందే
- నేలకు రాసినా నిరుద్యోగులు క్షమించరు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- గ్యారెంటీ నుంచి ముఖం చాటేసిన సీఎం
- నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నది

అడ్డదారిలో గద్దెనెక్కి..





**హైదరాబాద్, సిటీ టైమ్స్**

రెండు లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలోనే అని ఇచ్చిన మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు.

2లో..

## జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్ బోల్తా పడి నలుగురు మృతి
- కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగివస్తుండగా
- ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ బోల్తా
- పలువురికి గాయాలు అయ్యాయి



**జగిత్యాల, సిటీ టైమ్స్**

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన జరిగింది. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి గుంతలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు కూలీలు మృతి చెందారు.

పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

2లో..

## కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

- ఫిరాయింపు కేసులో స్పీకర్ చర్యలు
- నేడు 11 గంటలకు విచారణకు హాజరు కావాలి
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద పిటిషన్‌పై విచారణ

6లో..





## అదానీ కేసు కోసమే మోదీ లొంగిపోయారు

- లోక్ సభలో మోదీపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు
- ట్రేడ్ డీల్‌ను అదానీ, ఎప్‌స్టీన్ ఫైల్స్‌తో లింక్

8లో..

## వరంగల్ భద్రకాళి అమ్మవారి సేవలో పవన్ సతీమణి అన్నా లెజినోవా



ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా వరంగల్ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఆలయానికి విచ్చేసిన అన్నా లెజినోవాకు.. ఆలయ ధర్మకర్త తౌను పునూరి వీరన్న స్వాగతం పలికారు. తొలుత ఆదిశంకరాచార్యులు, వల్లభ గణపతిని దర్శించుకున్న అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## జగిత్యాల జిల్లాలో
# రోడ్డు ప్రమాదం

జగిత్యాల, సిటీ టైమ్స్

జగిత్యాల జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. వ్యవసాయ కూలీలు పసుపుకోతకు వెళ్లి తిరిగివస్తుండగా ఈ ఘటన జరిగింది. మల్లాపూర్ మండలం ముగిలిపేట వద్దకు రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి గుంతలో పడిపోయింది. ఈ ఘటనలో నలుగురు కూలీలు మృతి చెందారు. పలువురికి గాయాలు అయ్యాయి. గాయపడినవారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

**వేర్వేరు రోడ్డు ప్రమాదాలు**

సంగారెడ్డి జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటన రెండు కుటుంబాల్లో విషాదం నెలకొన్నది. జహీరాబాద్‌బీదర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురికి తీవ్రంగా గాయాలు అయ్యాయి. సంగారెడ్డి జిల్లా న్యాల్‌కల్ మండలం మామిడికి గ్రామం దగ్గర ఈ ప్రమాదం జరిగింది. వేగంగా వచ్చిన ట్రక్కు ప్రయాణికులతో వెళ్తున్న ఆటోను బలంగా ఢీకొట్టింది. దీంతో ఇద్దరు మరణించారు. సమాచారం అందిన వెంటనే.. న్యాల్‌కల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఈ ప్రమాదంతో ట్రాఫిక్ జామ్ అయింది.

ఖమ్మం జిల్లా వైరా మండల పరిధిలోని రెబ్బవరం గ్రామ సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఓ వృద్ధుడిని అతివేగంగా వచ్చిన ఒక వాహనం ఢీ కొట్టింది. మృతుడిని అదే గ్రామానికి చెందిన గుత్తా సత్యంగా గుర్తించారు. సత్యం తన గేదెలను ఎప్పటిలాగే మేతకు తీసుకెళ్తున్నాడు. రెబ్బవరం ప్రధాన రహదారి దాటుతుండగా.. ఎదురుగా వస్తున్న ఒక వ్యాన్ వేగంతో వచ్చి ఆయనను ఢీకొట్టింది.

వాహనం బలంగా తగలడంతో సత్యం గాల్లోకి ఎగిరి రోడ్డుపై పడిపోయాడు. ఈ ప్రమాదంలో సత్యం శరీరానికి తీవ్రగాయాలు అయ్యాయి. తలకు బలమైన దెబ్బ తగిలింది. దీంతో ఘటన స్థలంలోనే సత్యం ప్రాణాలు వదిలాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. వ్యాన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేశారు.

## నా భార్య
# ధైర్యవంతురాలు

**- నేను దుబాయ్ లో ఉన్నను**

**- నాకు ఎలాంటి విషయం తెలియదు**

హైదరాబాద్, సిటీ టైమ్స్

ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న తల్లి విజయశాంతి రెడ్డి కేసులో ఊహించని ట్విస్ట్ నెలకొంది. ఇటీవల తన ఇద్దరు పిల్లలతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. ఏదో బలమైన కారణమే ఉందని రైల్వే పోలీసులు అనుమానిస్తున్నారు.. విజయశాంతి రెడ్డి మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్‌ను CCS పోలీసులకు పంపారు. మొబైల్‌లో కొన్ని అనుమానిత మెసేజ్‌లు గుర్తించారు. ఆ దిశగా దర్యాప్తు చేస్తున్నామని రైల్వే పోలీసులు తెలిపారు.. ఈ కేసుకు సంబంధించి రైల్వే డీఎస్పీ తాజాగా మాట్లాడారు. "ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న విజయ శాంతి రెడ్డి కేసులో ఇంకా దర్యాప్తు కొనసాగుతోంది.. కుటుంబ సభ్యులను విచారించాం. ఎలాంటి కుటుంబ కలహాలు లేవు అని చెప్తున్నారు.. ఉద్యోగం చేస్తున్న సంస్థలో కూడా విచారించాం. అక్కడ కూడా ఎలాంటి సమస్యలు లేవు.. విజయరెడ్డి, ఇద్దరు పిల్లలని తీసుకుని 30న అర్ధరాత్రి స్టేషన్‌కు వచ్చారు.. ఫ్లాట్ ఫాంపై కొద్దిసేపు పిల్లలతో కలిసి తిరిగారు. చర్లపల్లి వైపు ట్రాక్ పై నడుచుకుంటూ వెళ్ళి.. గూడ్స్ ట్రైన్ వస్తున్న సమయంలో ట్రాక్ మధ్యలో నిల్చున్నారు. గూడ్స్ ట్రైన్ లోకో పైలట్ ప్రత్యక్ష సాక్షిగా ఉన్నారు. ఇతను చెప్తున్న ప్రకారం.. ట్రాక్ మధ్యలో ముగ్గురూ ఒకరిని ఒకరు గట్టిగా హత్తుకుని నిల్చున్నారు. గట్టిగా కేకలు వేస్తూ తప్పుకోండి అని అరుస్తున్న కూడా పక్కకు జరగలేదని చెప్తున్నాడు.. కారులో సూసైడ్ నోట్ లభ్యమైంది.. నా చావుకి ఎవరూ కారణం కాదు. బతకడం భారంగా ఉంది అని రాసి ఉంది. 28న వాళ్ళ పెళ్లి రోజు అని తెలిసింది.. 31న భర్త పుట్టిన రోజు అని తెలిసింది.. బంధువులు ఒకరు చనిపోయారు.. వెళ్ళాలి అని హాస్టల్ లో ఉన్న పిల్లలను తీసుకెళ్లింది తల్లి.. విజయశాంతి మొబైల్ ఫోన్‌ను సీసీఎస్‌కి పంపించాం. లాస్ట్ కాల్ డీటెయిల్స్, అందులో ఉండే సమాచారంతో మరికొన్ని వివరాలు తెలిసే అవకాశం ఉంది. ఆమె ల్యాప్ టాప్‌ను కూడా సైబర్ క్రైమ్ పోలీసులకు పంపించాం." అని తెలిపారు.

ఈ సూసైడ్ అంశంపై విజయశాంతి రెడ్డి భర్త తాజాగా మాట్లాడారు. "నా భార్య ధైర్యవంతురాలు, ఎందుకు ఆత్మహత్య చేసుకోండి దేవునికి తెలియాలి.. నాకు ఎలాంటి సమాచారం లేదు. చివరిసారిగా నేను నా భార్యతో మాట్లాడినప్పుడు పిల్లల ఎదుగుదల గురించి మాట్లాడాము.. మా ఇద్దరి మధ్య ఎలాంటి విభేదాలు లేవు.. నేను దుబాయ్ లో ఉన్నను.. నాకు ఎలాంటి విషయం తెలియదు.. ఆర్థికంగా కుటుంబ పరంగా సమస్యలు లేవు.. ఆఫీసులో ఏదైనా సమస్య ఉంటే నాకు చెప్పేది, కానీ సమస్యలు లేవు.. నా కూతురుతో మాట్లాడాను జేఈఈ ఎగ్జామ్స్ బాగా రాసానని దాడి అని చెప్పింది.. కొడుకు కూతురుకి మంచిగా చదువుకొమణి చెప్పాను.. విజయశాంతి రెడ్డి మొబైల్ ఫోన్, ల్యాప్ టాప్ ను CCS పోలీసులకు పంపారూ రైల్వే పోలీసులు. పోలీసులు దర్యాప్తు చేస్తే నిజాలు బయటకు వస్తాయి.. ఎలాంటి విషయాలున్న మేము కులంకషంగా మాట్లాడే వాళ్ళం. నేను షాక్ లో ఉన్నాను.. నా భార్య చేస్తున్న సంస్థ లో అక్కడ కూడా ఎలాంటి సమస్యలు లేవు.. విజయ రెడ్డి తో 29న మాట్లాడాను, 28న కూతురుతో మాట్లాడాను.. ఎవరి పైన నాకు అనుమానం లేదు మరొకసారి ఫిర్యాదు చెయ్యను.. సూసైడ్ నోట్ లోనూ ఏం సమాచారం లేదు.. లోన్లీనెస్ ఫీల్ అయి సూసైడ్ చేసుకుందా తెలియదు.. పోలీసులు సమగ్రంగా దర్యాప్తు చేయాలి." అని భర్త స్పష్టం చేశారు.





# దిల్లీలో కలకలం

**- 509 మంది మహిళలు, బాలికలు**

**- 298 మంది పురుషులు**

న్యూఢిల్లీ, సిటీ టైమ్స్

దేశ రాజధాని దిల్లీలో మహిళలు, చిన్నారుల భద్రత పై తీవ్ర ఆందోళన రేకెత్తించే గణాంకాలు వెలుగులోకి వచ్చాయి. 2026 సంవత్సరం ప్రారంభ 15 రోజుల్లోనే దిల్లీలో 800 మందికి పైగా అదృశ్యమైనట్లు అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. అదృశ్యమైన వారిలో దాదాపు మూడింట రెండు వంతుల మంది మహిళలు, బాలికలే ఉన్నారు.

పీటీఐ సేకరించిన దిల్లీ పోలీసుల అధికారిక డేటా ప్రకారం.. జనవరి 1 నుంచి జనవరి 15 మధ్య కాలంలో మొత్తం 807 మంది అదృశ్యమయ్యారు. అంటే సగటున ప్రతిరోజూ 54 మంది ఆచూకీ లేకుండా పోతున్నారు. వీరిలో 509 మంది మహిళలు, బాలికలు కాగా, 298 మంది పురుషులు ఉన్నారు.

**వయస్సుల వారీగా వివరాలు..**

మొత్తం అదృశ్యమైన వారిలో 191 మంది మైనర్లు ఉండగా, 616 మంది పెద్దలు ఉన్నారు. ఇప్పటివరకు పోలీసులు 235 మందిని మాత్రమే గుర్తించగలిగారు, మిగిలిన 572 మంది ఆచూకీ ఇంకా లభ్యం కాలేదు. చిన్నారుల పరిస్థితి: జనవరి మొదటి 15 రోజుల్లో సగటున రోజుకు 13 మంది పిల్లలు అదృశ్యమయ్యారు. మొత్తం 191 మంది మైనర్లలో 146 మంది బాలికలే కావడం గమనార్హం.

**టీనేజర్లు:** అదృశ్యమైన మైనర్లలో 169 మంది టీనేజర్లు ఉన్నారు. వీరిలో 138 మంది అమ్మాయిలు కాగా, 31 మంది అబ్బాయిలు. పోలీసులు 29 మంది అమ్మాయిలను, 19 మంది అబ్బాయిలను గుర్తించారు. అయితే అదృశ్యమైన టీనేజర్లలో 71 శాతం మంది ఇంకా ఆచూకీ లేకుండానే ఉన్నారు.

**8 నుంచి 12 ఏళ్లు:** ఈ వయస్సులో 13 మంది పిల్లలు (8 మంది అబ్బాయిలు, ఐదుగురు అమ్మాయిలు) అదృశ్యం కాగా, కేవలం ముగ్గురు అబ్బాయిలను మాత్రమే పోలీసులు కనిపెట్టగలిగారు.

**8 ఏళ్ల లోపు:** ఈ విభాగంలో 9 మంది పిల్లలు అదృశ్యం కాగా, ముగ్గురు అబ్బాయిలు దొరికారు. మిగిలిన ఆరుగురి ఆచూకీ తెలియాల్సి ఉంది.

**పెద్దల అదృశ్యం:** అదృశ్యమైన వారిలో అత్యధిక భాగం పెద్దలే ఉన్నారు. జనవరి మొదటి 15 రోజుల్లో 616 మంది పెద్దలు మిస్ అవ్వగా, వారిలో 363 మంది మహిళలు, 253 మంది పురుషులు ఉన్నారు. పోలీసులు 90 మంది పురుషులను, 91 మంది మహిళలను గుర్తించగా, ఇంకా 435 మంది ఆచూకీ లభ్యం కావాల్సి ఉంది.


**గత దశాబ్ద కాలంగా పెరుగుతున్న ఆందోళన..**

గతేడాది (2025) గణాంకాలను పరిశీలిస్తే, దిల్లీలో మొత్తం 24,508 మంది అదృశ్యమయ్యారు. అందులో మహిళలే 60 శాతం (14,870 మంది) ఉన్నారు. పోలీసులు 15,421 మందిని గుర్తించగా, 9,087 కేసులు ఇంకా అపరిష్కృతంగానే ఉన్నాయి. గత పదేళ్ల విశ్లేషణ ప్రకారం దిల్లీలో అదృశ్యమయ్యే వారి సంఖ్య ఏటా పెరుగుతోంది. గడిచిన దశాబ్ద కాలంలో మొత్తం 2,32,737 మంది అదృశ్యం కాగా, సుమారు 1.8 లక్షల మందిని పోలీసులు గుర్తించారు. కానీ దాదాపు 52,000 కేసులు ఇప్పటికీ మిస్టరీగానే ఉన్నాయి.

ముఖ్యంగా టీనేజర్లకు పొంచి ఉన్న ముప్పుపై ఈ గణాంకాలు హెచ్చరిస్తున్నాయి. 2016 నుంచి ఏటా సగటున 5,000 మంది టీనేజర్లు మిస్ అవుతుండగా, అందులో 3,500 మంది అమ్మాయిలే ఉంటున్నారు. 2025లో అదృశ్యమైన 5,081 మంది టీనేజర్లలో 3,970 మంది అమ్మాయిలే కాగా, వారిలో 1,013 మంది ఆచూకీ ఇప్పటికీ దొరకలేదు.

# రిక్రూట్‌మెంట్ జీరో

హైదరాబాద్, సిటీ టైమ్స్




రెండు లక్షల ఉద్యోగాలు మొదటి ఏడాదిలోనే అని ఇచ్చిన మరో గ్యారెంటీ నుంచి నిస్సిగ్గుగా ముఖం చాటేసిన ముఖ్యమంత్రిని చూసి తెలంగాణ నిరుద్యోగుల ఆగ్రహం కట్టలు తెంచుకుంటున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్.. తీరా అది ఐదేళ్ల హామీ అని, పీసీసీ చీఫ్‌తో సీఎం పలికిస్తున్న చిలుక పలుకులు చూసి యువతరం ఛీకొడుతోందని అన్నారు.

తొలి సంవత్సరమే రెండు లక్షల నియామకాలు చేపట్టకపోతే ప్రభుత్వాన్ని దించేయండని ఢిల్లీ నుంచి వచ్చి మరీ చెప్పిపోయిన ప్రియాంక గాంధీ మాట అమలై ఉంటే.. ఈ దగాకోరు సర్కారు కుప్పకూలి ఇప్పటికే ఏడాది పూర్తయ్యేదన్నారు కేటీఆర్ . కేసీఆర్ హయాంలో చివరి దశలో ఉన్న 65 వేల ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇచ్చి ఫోటోలకు ఫోజులు కొట్టిన సీఎం, ఆ తరువాత మొత్తానికే చేతులెత్తేయడంతోనే తెలంగాణలో 'రిక్రూట్‌మెంట్ జీరో'గా మారిపోయిందని కాంగ్రెస్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను ఎండగట్టారు.

**జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి..**

అప్పటికే లక్షా 65 వేల ఉద్యోగాలను భర్తీ చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై పనిగట్టుకుని రేవంత్ చల్లిన బురద అంతా అబద్ధాలతో అందలం ఎక్కడానికేనని అందరికీ అర్థమైపోయిందని, పట్టుమని 10 వేల కొత్త ఉద్యోగాలకు కూడా నోటిఫికేషన్లు ఇవ్వని చేతకాని దద్దమ్మ పాలన చూసి నిరుద్యోగులే కాదు, వారి తల్లిదండ్రులు కూడా దుమ్మెత్తి పోస్తున్నారన్నారు.

జాబ్ క్యాలెండర్‌కు పాతరేసి, వరుస కుంభకోణాలతో రేవంత్ సర్కారు జేబులు నింపుకుంటున్న తీరును నిత్యం తెలంగాణ సమాజం గమనిస్తూనే ఉందని, రెండు లక్షల ఉద్యోగాల హామీపై నాలుక మడతేసినంత మాత్రాన నాలుగు కోట్ల ప్రజలు ఊరుకుంటారని, ముఖ్యమంత్రి చేసిన మోసాన్ని మరిచిపోతారని అనుకుంటే అది పొరపాటే అని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగులను నమ్మించి నయవంచన చేసినందుకు ముఖ్యమంత్రి ముక్కున వేలేసుకుని క్షమాపణలు చెప్పినా, పొర్లుదండాలు పెట్టినా క్షమించే ప్రసక్తే లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిరుద్యోగులకు, విద్యార్థులకు చేస్తున్న ఈ ద్రోహంపై వెంటాడుతామన్నారు.


**మీరు చేసిన పాపం ఊరికే పోదు..**

మేధావుల ముసుగు వేసుకుని మాయమాటలతో మభ్యపెట్టిన గొంతులన్నీ గత రెండేళ్ల నుంచి మూగబోయినంత మాత్రాన మీరు చేసిన పాపం ఊరికే పోదని, నిరుద్యోగులకు, యువతకు అండగా ఉండాల్సిన బాధ్యత ఉందన్నారు కేటీఆర్. కేవలం నిరుద్యోగులను మాత్రమే కాకుండా రాష్ట్రంలోని అన్ని వర్గాలను రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇప్పటికే మూడు దఫాలుగా రైతుబంధు ఎగ్గొట్టి 70 లక్షల మంది అన్నదాతల పొట్టకొట్టారు. కేసీఆర్ పాలనలో ఆత్మగౌరవంతో బతికిన రైతన్నను మళ్లీ అప్పులపాలు చేసి తీరని ద్రోహం చేశారని తెలిపారు. సీఎం సీటుపై కూర్చున్న మరుక్షణంలోనే ప్రతి మహిళకు రూ.2500 ఇస్తానని చెప్పిన మాటలకు రెండేళ్లయినా ఒక్కరికీ దిక్కులేకపోవడంతో ఆడబిడ్డలు కోపంతో రగిలిపోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలన్నీ అక్షరాలా గారడీలేనని, 420 హామీలన్నీ నయవంచన మాత్రమేనని తన నిజస్వరూపాన్ని బయటపెట్టిన రేవంత్ సర్కారుకు నిరుద్యోగుల ఉసురు తగలడం ఖాయం అన్నారు. మెగా డీఎస్సీ పేరిట దగా, నిరుద్యోగ భృతి పేరిట చేసిన ద్రోహానికి గుణపాఠం చెప్పేందుకు ఆదిలాబాద్ నుంచి అశోక్ నగర్ చౌరస్తా వరకూ ప్రతి నిరుద్యోగి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. చైతన్యానికి ప్రతీకైన తెలంగాణ యువత సంఘటిత శక్తిలో ఉన్న బలం ఏంటో, వారు బిగించే పిడికిళ్లు కాంగ్రెస్ పునాదులను ఎలా పెకిలిస్తాయో త్వరలోనే చూస్తామని కేటీఆర్ తెలిపారు.

# టైఫాయిడ్ రక్కసి

**టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి**

హైదరాబాద్, సిటీ టైమ్స్




దేశవ్యాప్తంగా టైఫాయిడ్‌కు సంబంధించిన గణాంకాలు.. తెలంగాణను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. దేశంలో నమోదు అవుతున్న ప్రతీ 5 మరణాల్లో ఒకటి తెలంగాణ నుంచే ఉందని తాజాగా రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ వెల్లడించడం తీవ్ర కలకలం రేపుతోంది. 2023లో టైఫాయిడ్ బారినపడి 202 మంది చనిపోయినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా దేశంలోని అన్ని టైఫాయిడ్ మరణాల్లో 19 శాతం తెలంగాణ నుంచి ఉన్నట్లు ఆ రిపోర్ట్ చెబుతోంది. టైఫాయిడ్ వ్యాప్తికి ప్రధాన కారణాలు.. కలుషితమైన ఆహారం, నీరు, పారిశుద్ధ్య సమస్యలు అని నిపుణులు చెబుతున్నారు. అయితే టైఫాయిడ్ బారిన పడ్డ వారికి.. చికిత్సలో ఆలస్యం చేయడం వల్ల పేగులు దెబ్బతినడం వంటి ప్రాణాంతక సమస్యలు తలెత్తుతున్నాయని ఆ నివేదిక హెచ్చరించింది.

2023కు సంబంధించి రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా విడుదల చేసిన మెడికల్ సర్టిఫికేషన్ ఆఫ్ కాజ్ ఆఫ్ డెత్ రిపోర్ట్ ప్రకారం.. మన దేశంలో టైఫాయిడ్, పారాటైఫాయిడ్ కారణంగా మొత్తం 1,075 మరణాలు నమోదైనట్లు తెలుస్తోంది. ఇక భారతదేశంలోనే రెండో అత్యధికంగా 202 మరణాలతో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది. ఇక 377 మరణాలతో మొదటి స్థానంలో ఉత్తర్‌ప్రదేశ్ ఉంది. అయితే దేశంలోని జనాభాలో తెలంగాణ జనాభా కేవలం 2.5 శాతం మాత్రమే కాగా.. టైఫాయిడ్ సంబంధిత మరణాల్లో మాత్రం 19 శాతం వాటాను కలిగి ఉండటం.. రాష్ట్రంలో పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో తెలుపుతోంది. మూడో స్థానంలో 118 మరణాలతో పంజాబ్.. 36 మరణాలతో ఢిల్లీ నాలుగో స్థానాల్లో నిలిచాయి.

**టైఫాయిడ్ వ్యాప్తికి కారణాలు**

సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా కారణంగా టైఫాయిడ్ సోకుతుంది. కలుషిత ఆహారం, నీటి ద్వారా ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా వ్యాప్తి చెందుతుంది. అపరిశుభ్రమైన నీరు.. పైపులైన్లు వేసేటపుడు, మరమ్మతుల సమయంలో అందులో మురుగునీరు కలిస్తే.. వాటిని తాగడం వల్ల ఈ టైఫాయిడ్ విస్తృతంగా వ్యాప్తి చెందుతోంది. పరిశుభ్రత లేకుండా తయారు చేసే స్ట్రీట్ ఫుడ్, దాని తయారీలో ఉపయోగించే కలుషితమైన నీటిని వాడటం వల్ల.. ఎక్కువగా ఈ టైఫాయిడ్ బారిన పడుతున్నారు. నగరాల్లో నాలాలు, రోడ్లపై మురుగునీరు పొర్లడం, మురికివాడల్లో వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం వల్ల ఈ సాల్మొనెల్లా టైఫీ బ్యాక్టీరియా అతి వేగంగా వ్యాప్తి చెందుతుంది.

అయితే టైఫాయిడ్ సోకిన చాలామంది.. దాన్ని ఒక సాధారణ జ్వరం అని భావించి నిర్లక్ష్యం చేస్తారు. మరికొందరు సొంతంగా మెడిసిన్ వేసుకుని తగ్గించుకుందామనే ప్రయత్నం చేస్తారు. కానీ ఇలాంటి నిర్ణయాల వల్లే వారి పరిస్థితి విషమించి ప్రాణాల మీదికి తెస్తోందని డాక్టర్లు హెచ్చరిస్తున్నారు. సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోకపోతే.. ఈ టైఫాయిడ్ వల్ల పేగులకు రంధ్రాలు పడటం, రక్తంలో ఇన్ఫెక్షన్ రావడం, అవయవాలు చెడిపోయే ప్రమాదం ఉందని చెబుతున్నారు. సరైన సమయంలో సరైన మెడిసిన్ వాడకపోవడం, సాధారణ యాంటీబయాటిక్స్ పని చేయకపోవడం టైఫాయిడ్ రోగులకు మరో పెద్ద సవాలుగా మారిందని డాక్టర్లు తెలిపారు. నిపుణుల సూచించిన వివరాల ప్రకారం.. నీటిని కాచి చల్లార్చి తాగడం.. వేడి వేడి ఆహారాన్ని తినడం, జ్వరం వచ్చిన తర్వాత డాక్టర్‌ను సంప్రదించి సరైన సమయంలో ట్రీట్‌మెంట్ తీసుకోవడం వల్ల మరణాలను అరికట్టవచ్చని చెబుతున్నారు. టైఫాయిడ్ కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రాంతాలను హాట్‌స్పాట్‌లుగా గుర్తించి అక్కడ పారిశుద్ధ్య చర్యలను పూర్తిగా చేపట్టాలని సూచిస్తున్నారు.

## చట్టాలను పాటించకపోతే..
# దేశం నుంచి వెళ్లిపోండి

హైదరాబాద్, సిటీ టైమ్స్




ప్రైవసీ పాలసీ విషయంలో వాట్సప్ మాతృ సంస్థ మెటా పై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. 'మీరు మా దేశ గోప్యతతో ఆడుకోలేరు. మా డేటాలోని ఒక్క అంకెను కూడా పంచుకోవడానికి మేం అనుమతించం. ఒకవేళ దేశ చట్టాలను పాటించకపోతే భారత్‌ను వీడి వెళ్లొచ్చు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ హెచ్చరించారు. 2021లో వాట్సప్‌లో గోప్యతా విధానానికి సంబంధించిన ఓ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం ఈ వ్యాఖ్యలు చేసింది.

తమ వాణిజ్య ప్రయోజనాల కోసం వాట్సప్ వినియోగదారుల డేటాను మెటాతో పంచుకుంటోందని.. ఇది దోపిడీ కిందకే వస్తుందని ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి స్పందిస్తూ.. మెటాను హెచ్చరించారు. కొన్నిసార్లు మెటా విధానాలను అర్థం చేసుకోవడానికి తాము కూడా ఇబ్బందిపడతామన్నారు. ఒకసారి తనకు ఓ వైద్యుడు వాట్సప్‌లో మందుల ప్రిస్క్రిప్షన్ పంపితే.. దానికి సంబంధించిన ప్రకటనలే ఫోన్‌లో కనిపించాయన్నారు. ఇక దేశంలోని లక్షలాదిమంది పేద, చదువురాని ప్రజలు ఈ విధానాలను ఎలా అర్థం చేసుకుంటారని ప్రశ్నించారు.

**ఏమిటీ ప్రైవసీ పాలసీ?**

2021 జనవరిలో వాట్సప్ కొత్త ప్రైవసీ పాలసీని తీసుకొచ్చింది. దీని ప్రకారం.. యూజర్లు వాట్సప్ బిజినెస్ అకౌంట్లతో జరిపే సంభాషణకు సంబంధించిన సమాచారాన్ని ఫేస్‌బుక్‌తో పంచుకొనేందుకు అనుమతి లభిస్తుంది. కొత్త పాలసీకి అంగీకరించని వారి ఖాతాలను రద్దు చేస్తామని తొలుత హెచ్చరించింది. కానీ, దీనిపై తీవ్రస్థాయిలో ఆందోళన వ్యక్తమైంది. ఇది వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించడమేనని అభ్యంతరాలు వచ్చాయి. దీనిపై జోక్యం చేసుకొన్న కేంద్ర ప్రభుత్వం వెంటనే పాలసీ అమలును నిలిపివేయాలని ఆదేశించింది. ఐటీ చట్టంలోని నిబంధనలకు ఈ కొత్త పాలసీ పూర్తి విరుద్ధంగా ఉందని తేల్చి చెప్పింది. ఈ పాలసీపై దాఖలైన పిటిషన్‌పై తాజాగా విచారణ జరిపిన సుప్రీం ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది.



## అభివృద్ధికి చిరునామా 30వ వార్డు

# ప్రజాబలమే ఆయన ఆయుధం





- నమ్మకానికి నిలువుటద్దం వాకిటి శ్రీధర్
- మాజీ మంత్రి నిరంజన్ రెడ్డికి నమ్మిన బంటుగా
- వరుసగా 5వ సారి బీ-ఫామ్

**వనపర్తి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 03**

వనపర్తి మున్సిపల్ ఎన్నికల భాగంగా బి ఆర్ ఎస్ పార్టీ 30వ వార్డు అభ్యర్థిగా రాజకీయ చరిత్రలో వాకిటి శ్రీధర్ ఒక సరికొత్త రికార్డు సృష్టించారు. ఒకే వార్డు మున్సిపాలిటీ నుండి వరుసగా ఐదవ సారి పార్టీ బీఫామ్ అందుకోవడం ఆయన పట్ల ప్రజలకున్న ఆదరణకు, పార్టీ నాయకత్వానికి ఉన్న అచంచల విశ్వాసానికి నిదర్శనం. నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే ఆయన శైలి అజేయమైన శక్తిగా మారింది.

మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ప్రగతి రథసారథి:
సాధారణ కౌన్సిలర్‌గానే కాకుండా, మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పట్టణ అభివృద్ధిలో ఆయన కీలక పాత్ర పోషించారు. వార్డులోని ప్రతి గల్లీలో సీసీ రోడ్లు, ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ, స్వచ్ఛమైన మంచినీటి సరఫరా వంటి మౌలిక వసతులను కల్పించడంలో ఆయన చూపిన చొరవ 30వ వార్డును ఆదర్శంగా తీర్చిదిద్దింది. అధికారంలో ఉన్నా లేకున్నా, అభివృద్ధిని పరుగులు తీయించడమే ఆయన నైజం.

**పార్టీలకు అతీతంగా సంక్షేమ వారధి:**
రాజకీయాలకు అతీతంగా, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలన్నదే శ్రీధర్ గారి లక్ష్యం. నిరుపేదలకు పెన్షన్లు, కల్యాణ లక్ష్మి, డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వంటి పథకాలను లబ్ధిదారులకు చేరవేయడంలో ఆయన ఒక నిబద్ధత కలిగిన నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రజలకు ఏ ఆపద వచ్చినా 'నేనున్నానంటూ' ముందుండే ఆయన గుణమే ఆయనను 'ప్రజల మనిషి'గా నిలబెట్టింది.

### అనుభవం – అభివృద్ధి – అంకితభావం:

**నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం, వార్డు సమస్యలపై సంపూర్ణ అవగాహన కలిగిన వాకిటి శ్రీధర్ గారి నాయకత్వం 30వ వార్డుకు శ్రీరామరక్ష. అంకితభావంతో పనిచేసే నాయకుడిని ఐదోసారి కూడా భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వార్డు ప్రజలు ఉత్సాహంగా ఉన్నారు. శ్రీధర్ గారి గెలుపు 30వ వార్డు అభివృద్ధి గమనానికి మరో గ్యారెంటీ!**

**ముగింపు సూక్తి:**
**"మాట ఇస్తే తప్పని నైజం.. అభివృద్ధి కోసం నిరంతర తపన.. 30వ వార్డుకు మళ్లీ కావాలి శ్రీధర్ అన్న నాయకత్వం!"**





## బాచుపల్లి స్మశానవాటిక తొలగింపు

# అంశంపై పునరాలోచించాలి



**మంత్రి శ్రీధర్ బాబుకు స్థానిక నాయకుల వినతి**

**బాచుపల్లి, సిటీ టైమ్స్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి ప్రాంతంలో గత 50 సంవత్సరాలుగా కొనసాగుతున్న స్మశాన వాటికను తొలగించాలనే ప్రతిపాదనపై స్థానిక ప్రజల్లో ఆందోళన నెలకొందని, ఇటీవల ఏర్పడిన కొత్త కాలనీ నివాసులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ, స్మశాన వాటికను తొలగిస్తే సుమారు 50 వేల మంది ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని గ్రామస్థులు తెలిపారు. అదేవిధంగా ఎంపీపీ మున్సిపల్ కార్పొరేషన్ కాలంలో ఈ స్మశాన వాటిక అభివృద్ధి కోసం నిధులు కూడా కేటాయించారు. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని కలిసి సమస్యపై వినతి పత్రం సమర్పించారు. స్మశాన వాటిక అనేక సంవత్సరాలుగా ప్రజలకు ఉపయోగపడుతోందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని దానిని కొనసాగించేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సంబంధిత అధికారులతో సమగ్రంగా పరిశీలించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, స్థానిక గ్రామ ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ డంపింగ్ యార్డ్

# సమస్య పరిష్కరించాలి



- చెత్త తరలింపులో అవకతవకలపై విచారణ చేపట్టాలి
- ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల నిరసన

**నిజాం పేట్, సిటీ టైమ్స్:**

నిజాం పేట్ డంపింగ్ యార్డ్ విషయంలో కొనసాగుతున్న అవకతవకలపై విచారణ జరిపి పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఆకుల సతీష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలు నిరసన తెలిపారు. మంగళవారం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం నుంచి నేటి కాంగ్రెస్ ప్రభుత్వం వరకు డంపింగ్ యార్డ్ తరలింపులో అవకతవకలు జరిగాయని,కమిషన్ల కోసమే డంపింగ్ యార్డ్ ను కొనసాగించడం జరుగుతుంది అని ఆరోపించారు. విజిలెన్స్ కమిషన్ కేసు ముగిసేదాకా చెల్లింపులు చేయొద్దు అని ఆదేశాలు ఉన్నా ప్రస్తుతం 3 కోట్లు చెల్లించడం డంపింగ్ యార్డ్ ను కొనసాగించడం డంపింగ్ యార్డ్ ను మార్చే వరకు కనీసం జగద్గిరిగుట్టలో నిర్వహిస్తున్నట్టుగా కంప్రెసింగ్ ట్రక్కుల ద్వారా ఏ రోజు చెత్త ఆ రోజే తరలించి సమస్యకు పరిష్కారం చూపించాలని డిమాండ్ చేశారు.. ప్రస్తుతం మున్సిపల్ శాఖను కూడా చూస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజాం పేట్ డంపింగ్ యార్డ్ సమస్యకు పరిష్కారం చూపించాలని ,డంపింగ్ యార్డ్ చెత్త తరలింపు కుంభకోణంపై చెల్లింపులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆకుల సతీష్ బృందం స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తాం

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- ఎమ్మెల్యే చొరవకు అడ్డగుట్ట సొసైటీ కాలనీవాసుల ప్రశంసలు



**శేరిలింగంపల్లి, సిటీటైమస్:**

ట్రాఫిక్ రహిత సమాజం కోసం రాజీ లేని కృషి చేస్తామని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట కాలనీ పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాదయాత్ర నిర్వహించారు. అడ్డగుట్ట సొసైటీ పరిధిలో గత కొన్ని సంవత్సరాలుగా రోడ్లను ఆక్రమించి, ఫుట్ పాత్‌లపై అక్రమంగా వ్యాపారాలు నిర్వహించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. దీంతో స్థానిక ప్రజలు, ముఖ్యంగా మహిళలు, నిత్యం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు .ఈ సమస్యపై కాలనీవాసులు పలుమార్లు పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీకి ఫిర్యాదు చేశారు. దీనికి స్పందించిన స్వయంగా రంగంలోకి దిగిన ఆయన రోడ్లపై, ఫుట్ పాత్‌లపై అక్రమంగా ఏర్పాటు చేసిన ఫుడ్ కోర్టులు , షాపులను అధికారులతో కలిసి తొలగించారు. ఈ చర్యతో అడ్డగుట్ట సొసైటీ మహిళలు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు ఆక్రమణల పై ఉక్కుపాదంతో తొలగిస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని, ప్రజలకు ట్రాఫిక్ రహిత, సుఖవంతమైన ప్రయాణానికి బాటలు వేస్తామని తెలిపారు. వ్యాపారం చేసుకోవడం ఎవరికీ నిషేధం కాదు. కానీ ఇతర ప్రజలకు ఇబ్బందులు కలిగించే విధంగా రోడ్లు, ఫుట్ పాత్‌లపై అక్రమంగా షాపులు, ఫుడ్ కోర్టులు ఏర్పాటు చేస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదు. ప్రజా సమస్యలపై నిర్దాక్షిణ్యంగా చర్యలు కొనసాగుతాయి అని స్పష్టం చేశారు. అడగుట్ట కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరిగినది అని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని, ఏ చిన్న సమస్య అయిన కార్పొరేటర్ దృష్టికి గాని, తన దృష్టికి గాని తీసుకువస్తే తప్పకుండా పరిష్కరిస్తామని తెలిపారు .ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# అకస్మాత్తుగా నడుస్తున్న బైక్ లో మంటలు

- అప్రమత్తతో వాహనదారుడికి తప్పిన ప్రాణాపాయం



**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దుర్గం చెరువు కేబుల్ బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న సమయంలో బైక్ లో అకస్మాత్తుగా మంటలు చెలరేగడంతో ఒక్కసారిగా కలకలం రేగింది. మంగళవారం ఉదయం 10.38గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. జూబ్లీహిల్స్ గాయత్రి హిల్స్‌కు చెందిన కొమానంతల జితిన్ (28) తన పల్సర్ ఎన్ఎస్-200 బైక్‌పై కేబుల్ బ్రిడ్జిపై వెళ్తుండగా, బైక్ ఇంజిన్ భాగం నుంచి ఒక్కసారిగా మంటలు రావడం గమనించాడు. అప్రమత్తమైన అతడు వెంటనే వాహనాన్ని రోడ్డుపక్కకు నిలిపివేయడంతో పెను ప్రమాదం తప్పింది. మంటలు వేగంగా వ్యాపించడంతో బైక్ పూర్తిగా కాలిపోయి దగ్ధమైంది. ఈ ఘటనతో కేబుల్ బ్రిడ్జిపై కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయి, రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు వెంటనే అక్కడికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు. బైక్‌లో మంటలు చెలరేగడానికి గల కారణాలపై పోలీసులు పరిశీలన చేపట్టారు.

# చందానగర్ లో చైన్ స్నాచర్ అరెస్టు

**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని పట్టపగలు గొలుసు దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని చందానగర్ పోలీసులు, సైబరాబాద్ ఎస్ఓటీ, సీసీఎస్ బృందాలతో కలిసి అరెస్ట్ చేశారు. శేరిలింగంపల్లి ఏసీపీ సిహెచ్ వై శ్రీనివాస్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. చందానగర్ పోలీసులకు రెండు చైన్ స్నాచింగ్లకు సంబంధించి రెండు వేర్వేరు ఫిర్యాదులు అందాయన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ నెల 31న మధ్యాహ్నం బీహెచ్ఈఎల్ ఓల్డ్ ఎంఐజీ కాలనీ పరిధిలోని రామాలయం టెంపుల్ రోడ్డులో నడుచుకుంటూ వెళ్తున్న 72 ఏళ్ల వృద్ధ మహిళ మెడలోని బంగారు గొలుసును తెంచుకుని నిందితుడు పరారయ్యాడన్నారు. అదే సమయంలో సమీపంలోనే మరో 73 ఏళ్ల వృద్ధ మహిళను అడ్డగించి ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కొని అక్కడి నుంచి పారిపోయాడు. సాంకేతిక ఆధారాల సాయంతో నిందితుడు రంగారెడ్డి జిల్లా లింగంపల్లి గోపినగర్‌కు చెందిన డి
రాజేష్ (32)గా గుర్తించామని తెలిపారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని, చోరీకి గురైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. శేరిలింగంపల్లి జోన్ డీసీపీ సీహెచ్ శ్రీనివాస్, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి పర్యవేక్షణలో శేరిలింగంపల్లి జోన్ అడిషనల్
డీసీపీ ఉదయ్ రెడ్డి నేతృత్వంలో ఈ కేసును ఛేదించారు. అతి తక్కువ సమయంలో కేసును ఛేదించి, నిందితుడిని అరెస్ట్ చేయడంతో పాటు చోరీ సొత్తును రికవరీ చేసిన సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.





## సిపిఐ చర్చలు సఫలం..
# కాంగ్రెస్కు మద్దతు

**వనపర్తి టౌన్ సిటీ టైమ్స్ ఫిబ్రవరి 03**

వనపర్తి మున్సిపల్ ఎన్నికల పొత్తుపై కాంగ్రెస్తో సిపిఐ జరిపిన చర్చలు సఫలమయ్యాయని, 33 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించామని సిపిఐ పట్టణ కార్యదర్శి జే రమేష్ అన్నారు. సిపిఐ ఆఫీస్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎన్నికల్లో 19, 21 వార్డులను సిపిఐ కి కేటాయించాలని జిల్లా కార్యదర్శి విజయరాములు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డికి వినతిపత్రం సమర్పించడం జరిగిందని, ఆ రెండు వార్డులకు నామినేషన్లు కూడా వేశామన్నారు. ఏఐసీసీ అబ్జర్వర్ విశ్వనాథన్, పశువర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, డిసిసి అధ్యక్షుడు మరో మారు పొత్తుల భాగంగా రెండు సీట్లు కేటాయించాలని కోరామన్నారు. ప్రతి వార్డులో కాంగ్రెస్ అభ్యర్థుల నుంచి తీవ్ర ఒత్తిడి ఉన్నందున వార్డులను కేటాయించలేమని, ప్రత్యామ్నాయంగా నామినేటెడ్ పోస్టులను ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. అందువల్ల వనపర్తి పట్టణం అన్ని వార్డుల్లో సిపిఐ కాంగ్రెస్కు మద్దతు ఇచ్చేందుకు నిర్ణయించిందని, పట్టణ ప్రజలు కాంగ్రెస్కు ఓటు వేసి వార్డు సభ్యులను గెలిపించాలని కోరారు. సిపిఐ సీనియర్ నేత కళావతమ్మ, పట్టణ సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, మాజీ వార్డు సభ్యుడు లక్ష్మీనారాయణ, డి శేఖర్ ,జయమ్మ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద
# అన్న ప్రసాద వితరణ



**శామీర్ పేట, ఫిబ్రవరి 3 సిటీ టైమ్స్**

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట మండలం అలియాబాద్ కు చెందిన ముద్దపురం భాను ప్రసాద్ గౌడ్ జన్మదినం సందర్భంగా తల్లిదండ్రులు ముద్దపురం కృష్ణ గౌడ్ లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు జయప్రభ, భరత్ గౌడ్, రోహిత్ గౌడ్, శ్రీజ గౌడ్ లు అన్నదానం చేపట్టారు. అలాగే శామీర్ పేట కు చెందిన కీ. శే బత్తిని ఈశ్వర్ గౌడ్ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు, అలాగే లక్కోజు దుర్గాషణ పద్మావతి దంపతులు, అలాగే బిక్షపతి, భాస్కర్ గౌడ్, అలాగే జ్యోతి, అరుణలు అన్నదానానికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.



# రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు

- మియాపూర్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రశాంత్
- మియాపూర్ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్
- రాంగ్ రూట్ లో నడిపిన 13 వాహనాలు సీజ్, కేసు నమోదు



**శేరిలింగంపల్లి, సిటీటైమ్స్:**

వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలు నడిపితే ప్రత్యేకించి రాంగ్ రూట్ లో వాహనాలు నడిపితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ హెచ్చరించారు. మంగళవారం మియాపూర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాంగ్ రూట్ లో వెళ్తున్న వాహనాలపై దృష్టి సారించి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో భాగంగా 7గురు ద్విచక్రవాహనదారులు, 6గురు ఆటోవాలాలు పట్టుబడ్డారు. మొత్తం 13వాహనాలను స్వాధీనం చేసుకొని నిబంధనలు ఉల్లంఘించిన సదరు వాహనదారుల పై కేసులు నమోదు చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐపి హరిశంకర్, ఎస్ఐపి విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా
# గోనెపల్లి శ్రీధర్ నియామకం

- శ్రీధర్ గోనెపల్లి 25ఏళ్ల పైన అనుభవమున్న గ్లోబల్ ఐటీ లీడర్
- గవర్నింగ్ కౌన్సిల్ నియామకాన్ని ఆమోదించిన డబ్ల్యుటిఐటిసి



**హైదరాబాద్, 3 ఫిబ్రవరి(సిటీటైమ్స్)**

వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా గోనెపల్లి శ్రీధర్ నియమితులయ్యారు. గవర్నింగ్ కౌన్సిల్ ఆమోదం పొందిన తర్వాత, టెక్ఎస్ఎంఇ ఇన్కార్పొరేషన్ సిఇఒ శ్రీధర్ గోనెపల్లిని గవర్నింగ్ కౌన్సిల్ సభ్యుడిగా నియమిస్తున్నట్లు వరల్డ్ తెలుగు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కౌన్సిల్ (డబ్ల్యుటిఐటిసి) ప్రకటించింది. ఈ నియామకం డబ్ల్యుటిఐటిసి ప్రపంచ నాయకత్వానికి ఒక ముఖ్యమైనదిగా, ఇది టెక్నాలజీ కన్సల్టింగ్, ఎఐ ఆధారిత పరిష్కారాలు ప్రతిభ పరివర్తనలోతైన అంతర్జాతీయ నైపుణ్యాన్ని తీసుకువస్తుందని పేర్కొంది.

ఐటి పరిశ్రమలో 25 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న అనుభవజ్ఞుడైన గ్లోబల్ టెక్నాలజీ లీడర్, 10కు పైగా దేశాలలో పెద్ద ఎత్తున ప్రాజెక్టులలో పనిచేసిన గోనెపల్లి శ్రీధర్ కెనడియన్ పౌరుడిగా కెనడా, యుఎస్ఎ భారతదేశంలో కార్యకలాపాలతో కూడిన అంతర్జాతీయ ఐటి కన్సల్టింగ్ టెక్నాలజీ సిబ్బంది సంస్థ అయిన టెక్ఎస్ఎంఇ ఇన్కార్పొరేషన్కు నాయకత్వం వహిస్తున్నారు. ఆయన నాయకత్వంలో, టెక్ ఎస్ఎంఈ ఎఐ అండ్ ఆటోమేషన్ కన్సల్టింగ్,ఐటి ప్రాజెక్ట్ డెలివరీ, ఎఐ మెరుగైన సిబ్బంది పరిష్కారాలు ఆవిష్కరణల నేతృత్వంలోని ప్రక్రియ ఆప్టిమైజేషన్ ద్వారా సంస్థలకు మద్దతు ఇస్తోందని, డిజిటల్ పరివర్తనను వేగవంతం చేయడానికి అధికపనితీరు గల సాంకేతిక బృందాలను నిర్మించడంలో సంస్థలకు సహాయపడుతుందని పేర్కొంది. కొన్ని సంవత్సరాలుగా శ్రీధర్ 5,000 కంటే ఎక్కువ మంది ఐటి నిపుణులకు మార్గదర్శకత్వం వహించారని, ప్రపంచ ప్రతిభ అభివృద్ధికి గణనీయంగా దోహదపడుతున్నారని పేర్కొంది.

ఈ సందర్భంగా నూతన పాలక మండలి స్వాగతం పలికిన డబ్ల్యుటిఐటిసి చైర్మన్ సందీప్ కుమార్ మక్తల మాట్లాడుతూ.. తెలుగు సాంకేతిక నిపుణులు సంస్థల కోసం భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రపంచ పర్యావరణ వ్యవస్థను నిర్మించడంపై డబ్ల్యుటిఐటిసి దృష్టి సారించింది. శ్రీధర్ గోనెపల్లి విస్తృతమైన అంతర్జాతీయ, ఎఐ ఆధారిత కన్సల్టింగ్‌లో నాయకత్వం నిపుణులను మార్గదర్శకత్వం చేయడం పట్ల నిబద్ధత మా పాలక మండలికి అపారమైన విలువను పెంచుతుందని పేర్కొన్నారు. అనంతరం శ్రీధర్ గోనెపల్లి తన కృతజ్ఞతను తెలియజేస్తూ..డబ్ల్యుటిఐటిసి పాలక మండలిలో చేరడం గౌరవంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రతిభను అనుసంధానించడంలో డబ్ల్యుటిఐటిసి కీలక పాత్ర పోషిస్తోందని ఈ మిషన్‌ను మరింత బలోపేతం చేయడానికి సాంకేతికత, ఎఐ, శ్రామిక శక్తి పరివర్తనలో నా ప్రపంచ అనుభవాన్ని అందించడానికి నేను ఎదురు చూస్తున్నాను అని అన్నారు.

## శాంతియుత ఎన్నికల నిర్వహణకు
# కట్టుదిట్టమైన చర్యలు : డీజీపీ శివధర్ రెడ్డి





**వనపర్తి ఫిబ్రవరి 3 (సిటీ టైమ్స్)**

తెలంగాణ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి, ఐపీఎస్. ఆధ్వర్యంలో మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లా ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో దృశ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపిఎస్ జిల్లాలోని పోలీస్ అధికారులతో కలిసి దృశ్య సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఎన్నికలను పూర్తిగా శాంతియుతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి స్థాయి పోలీసు అధికారి పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వహించాలని డీజీపీ ఆదేశించారు.ఈ సమావేశంలో డీజీపీ గారు మాట్లాడుతూ... నామినేషన్ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్, ఫలితాల అనంతరం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వారు, రౌడీషీటర్లు, రిస్క్ ఎలిమెంట్స్‌పై ముందస్తు బైండోవర్ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మండల, పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక మరియు అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల రోజు మరియు కౌంటింగ్ రోజున ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. విజేత ర్యాలీలపై కూడా ముందస్తు నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎక్సైజ్ & మున్సిపల్ ఎన్నికల చట్టాలపై లీగల్ రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు గారిచే పోలీసు అధికారులకు ఎక్సైజ్ చట్టాలు, మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు. ఎన్నికల సమయంలో అక్రమ మద్యం తయారీ, నిల్వ, రవాణా, అమ్మకాలకు సంబంధించిన నేరాలపై కఠినంగా వ్యవహరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు తావు లేకుండా చట్టపరమైన చర్యలు వెంటనే చేపట్టాలని సూచించారు. చట్ట పరిధిలోనే సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం ద్వారా ఎన్నికల స్వచ్ఛతను కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన తెలిపారు.ఈ దృశ్య సమీక్ష సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న భద్రతా చర్యలు, బందోబస్తు ప్రణాళికలు, సున్నిత ప్రాంతాల గుర్తింపు, పోలీసు బలగాల వినియోగం వంటి అంశాలను డీజీపీ గారికి వివరించారు.ఈ సమావేశంలో వనపర్తి ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, డీసీఆర్బీ డీఎస్పీ బాలాజీ, వనపర్తి సీఐ రత్నం, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ నరేష్, సీసీఎస్ సీఐ అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, జిల్లాలోని ఎస్సైలు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీలపై
# కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

- మరో 8 సంవత్సరాలు తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంటుంది
- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 03**

ప్రస్తుతం జరుగుతున్న మునిసిపాలిటీ ఎన్నికల్లో వనపర్తి, పెబ్బేరు మునిసిపాలిటీ పై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మంగళవారం వనపర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కొత్త కాపు శివసేనారెడ్డి, చిన్నారెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు బీఫాములను అందజేశారు. వనపర్తి పట్టణంలోని 33 వార్డులలో 33 వార్డులు. పెబ్బేరు మున్సిపాలిటీలోని 12 వార్డులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే అఖండ విజ యం సాధిస్తారని ఆయన అన్నారు ప్రజలు ప్రతిపక్షాలు నమ్మే పరిస్థితిలో లేరని, గత పదివేల కాలం కేవలం ప్రతిపక్ష నాయకులే బాగుపడ్డారు తప్ప ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నేటి ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుతున్నా యని వారు పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ తరపున బీఫాంలో పొందిన ప్రతి కౌన్సిలర్ అభ్యర్థులందరినీ గెలిపించి తీరుతామని మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ పార్టీని కైవసం చేసుకుంటుందని ఎమ్మెల్యే చెప్పారు ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, DCC అధ్యక్షులు శివసేన రెడ్డి గార్లతో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు ఆయన బీఫాంలో పంపించేశారు







# కన్నుల పండగలా ఈదమ్మ జాతర షిడే ఉత్సవాలు

- ఈధమ్మ తల్లికి పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ దంపతులు
- భక్తులతో జనసంద్రంగా మారిన జాతర ప్రాంతం
- ఈధమ్మ దర్శించుకున్న రాజకీయ ప్రముఖులు
- సీఐ కేఎస్ రత్నం,ఎస్సై శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కట్టుదిట్టమైన పోలీసు భద్రత

**పానగల్ సిటీటైమ్స్ ఫిబ్రవరి 03:-**

పానుగల్ మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన ఈదమ్మ జాతర షిడే ఉత్సవాలను కన్నుల పండగలా జరిగాయి. .షిడే ఉత్సవాల సందర్భంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నలుమూలల నుండి భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. షిడేకు పొటెలు ను కట్టి గుడి చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. సిడే రథాన్ని లాగేందుకు భక్తులు పోటీపడ్డారు, ఈదమ్మ జాతర ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతరలో త్రాగు నీటి సౌకర్యం, వీధి దీపాలను గ్రామ పంచాయతీ తరుపున సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి నరేందర్ గౌడ్ కల్పించారు, భక్తుల కోసం జాతరలో రంగుల రాట్నం, మిఠాయి దుకాణాలు, ఆటవస్తువులు, గాజుల దుకాణాలు,తదితర వాటిని ఏర్పాటు చేశారు. నైవేద్యాన్ని సమర్పించేందుకు మట్టి కుండలు, పాత్రలు తీసుకునేందుకు భక్తులు పోటెత్తారు. మహిళా భక్తులు గుడి చుట్టూ బోనాలతో ప్రదక్షిణలు చేసి నైవేద్యాన్ని సమర్పించారు.గ్రామ సర్పంచ్ సత్తూరి నాగలక్ష్మి నరేందర్ గౌడ్ దంపతులు అమ్మవారికి పట్టు వస్త్రాలు, వడి బియ్యాన్ని సమర్పించారు. పూజారి నాగన్న అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి సీడే రథంపై నుంచి భక్తులకు దర్శనమిచ్చారు, జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా,ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సీఐ కేఎస్ రత్నం,పానగల్ ఎస్సై శ్రీనివాస్ తో పాటు 75 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.పానగల్ ఈదమ్మ జాతర సందర్భంగా అమ్మవారిని మంత్రి జూపల్లి కృష్ణారావు తనయుడు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ యువ నాయకులు జూపల్లి అరుణ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్, కాంగ్రెస్ నాయకులు డాక్టర్ పగడాల శ్రీనివాస్, కేతూరి వెంకటేష్, మాజీ ఎంపీపిలు శ్రీధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, ఆది సంధ్యారాణి, మాజీ జెడ్పీటీసీ రవి, జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ సభ్యులు మోడల తిరుపతయ్య సాగర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పుల్లారావు, ముంతా భాస్కర్ యాదవ్, చిన్న బాలరాజు యాదవ్, బ్రహ్మయ్య, ఉస్మాన్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మినిగ గిరిబాబు నాయుడు, స్థానిక ఉప సర్పంచ్ వసంతపురం అరుణ రాజు యాదవ్ , మాజీ సర్పంచ్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కారకాల రమేష్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచందర్ రావు, ధర్మా రెడ్డి, గడ్డం మహేష్, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు శివరాంయాదవ్ తదితరులు జాతర ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.





# మహిళల భద్రత మరియు రక్షణ చట్టం పై అవగాహన సదస్సు






- ఐఎఫ్ హెచ్ ఈ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో
- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ వి రజిని

**వనపర్తి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 03**

వనపర్తి జిల్లా గోపాలపేట మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ లో మంగళవారం ఐసిఎఫ్ఐ లా స్కూల్,ఐఎఫ్ హెచ్ ఈ, హైదరాబాద్‌లోని లీగల్ ఎయిడ్ సొసైటీ 2026 ఫిబ్రవరి 3న మహిళల భద్రత మరియు రక్షణ అంశంపై లీగల్ అవగాహన మరియు జనసున్వాయి కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం వనపర్తి జిల్లా, గోపాల్‌పేట్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ రజిని, మాట్లాడుతూ మహిళల చట్టాల గురించి వరకట్నం వేధింపు గురించి బాల్య వివాహాల గురించి పలు సూచనలు చేయడం జరిగింది.,అలాగే డా. ఆయేషా అంజుమ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీ ఓ), గోపాల్‌పేట్ మండలం ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచ్‌లు, వార్డు సభ్యులు మరియు ఆశా వర్కర్లు కూడా పాల్గొన్నారు న్యాయమూర్తి మహిళలకు సంబంధించిన సంవిధాన పరిరక్షణలు, కార్యాలయాల్లో లైంగిక వేధింపుల నివారణ,పి సి పి ఎన్ డి టి చట్టం, అలాగే జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ఉచిత న్యాయ సహాయం కోసం 08543202250 నంబర్ లేదా టోల్‌ఫ్రీ నంబర్ 15100ను సంప్రదించవచ్చని తెలియజేశారు.

అనంతరం, లీగల్ ఎయిడ్ సభ్యులు వరకట్న వేధింపులు మరియు వరకట్న మరణాలపై చట్టపరమైన రక్షణలు, అలాగే ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టమ్ (112), మహిళా హెల్ప్‌లైన్ (181) మరియు వన్ స్టాప్ సెంటర్లు (ఓ ఎస్ సి) ఎలా వినియోగించుకోవాలో వివరించే విస్తృతమైన పోస్టర్ ప్రజెంటేషన్ను అందించారు. అదేవిధంగా, లైంగిక నేరాలు మరియు కట్న సంబంధిత అంశాలపై భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్), భారతీయ నాగరిక సురక్షా సంహిత (బి ఎన్ ఎస్ ఎస్) మరియు భారతీయ సాక్ష్య అధినియమం (బీఎస్ ఏ)లోని ముఖ్య




నిబంధనలను వివరించారు.కార్యక్రమంలోని ముఖ్య ఆకర్షణగా, లీగల్ ఎయిడ్ సభ్యులు గృహహింస చట్టంపై ప్రదర్శించిన నాటిక నిలిచింది. ఈ నాటిక ద్వారా మహిళల గృహహింస నుంచి రక్షణ చట్టం, 2005లోని నిబంధనలు, ఫిర్యాదు నమోదు విధానం, రక్షణ ఉత్తర్వులు పొందే ప్రక్రియ వంటి అంశాలను సులభంగా అర్థమయ్యేలా వివరించి, గృహహింస కేసులను ఎలా ఎదుర్కోవాలో స్పష్టంగా చూపించారు. కార్యక్రమం లో మహిళా సర్పంచ్‌లు చట్టపరమైన అంశాలపై వివిధ ప్రశ్నలు అడిగి, ఐసిఎఫ్ఐ లా విద్యార్థుల లీగల్ ఎయిడ్ కార్యక్రమాన్ని అభినందించారు. తెలంగాణ రాష్ట్రంలో న్యాయ అవగాహనను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఐఎఫ్ హెచ్ ఈ మేనేజ్‌మెంట్ ఆర్థిక సహాయంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎస్. కన్నన్, దిలీప్ శర్మ, గీత ప్రియదర్శిని, రాకేష్ సూర్యదేవర,లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రఘు,పారా లీగల్ వాలంటరీ బంకల రవీందర్ పాల్గొన్నారు.

# ఎంఐఎం మాజీ ఎమ్మెల్యే పాషా ఖాద్రీ కన్నుమూత

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ఎంఐఎం పార్టీ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే అహ్మద్ పాషా ఖాద్రీ (72) కన్నుమూశారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన మంగళవారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. పాషా ఖాద్రీ 1986 నుంచి 1991 వరకు కార్పొరేటర్‌గా పనిచేశారు. 2004 నుంచి 2018 వరకు చార్మినార్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా, 2018 నుంచి 2023 వరకు యాకుత్‌పురా నియోజకవర్గం ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించారు.






# బి ఆర్ ఎస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యం గా పని చేయాలి : ఎంసీ పల్లి ఎన్నికల ఇంచార్జి డాక్టర్ భద్రా రెడ్డి

**– రిటర్నింగ్ ఆఫీసర్ కు బి ఫారాలు అందజేసిన అభ్యర్థులు**

**సిటీ టైమ్స్ -శామీర్ పేట:**

మూడు చింతలపల్లి మున్సిపల్ ఎన్నికలలో భాగంగా మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఎంసీ పల్లి మున్సిపల్ ఇంచార్జి డాక్టర్ చామకుర భద్రారెడ్డి ఎంసీ పల్లి మున్సిపల్ లో బి ఆర్ ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న 24మంది అభ్యర్థులకు ఆ పార్టీ బీఫారాలు అందజేశారు. అనంతరం బి ఆర్ ఎస్ అభ్యర్థులు బి ఫారాలను రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. ఈ సందర్భంగా భద్రా రెడ్డి మాట్లాడుతూ గెలిపే ధ్యేయంగా పనిచేయాలని మునిసిపాలిటీలో బిఆర్ఎస్ విజయంగా పనిచేయాలని అభ్యర్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జి గజ్జెల నగేష్, ఎంసీ పల్లి మున్సిపల్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు మల్లేష్ గౌడ్, డీసీ ఎం ఎస్ వైస్ చైర్మన్ డాక్టర్ మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ జామురవి, సీనియర్ నాయకులు మురళీ గౌడ్, ఇంచార్జి అంజి గౌడ్ పాల్గొన్నారు

# అనారోగ్యంతో ఉన్న బీసన్న సాగర్‌ను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**పెద్ద మందడి సిటీ టైమ్స్ ఫిబ్రవరి 03**

పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన ఉప్పరి బీసన్న సాగర్ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం ఆయనను పరామర్శించారు స్థానిక ఎమ్మెల్యే తుడి మెగారెడ్డి ఆదేశాల మేరకు బీసన్న సాగర్ నివాసానికి వెళ్లిన నాయకులు, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బీసన్న సాగర్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని, అధైర్యపడాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఎంసీ పల్లి మున్సిపాలిటీలో మొత్తం 29నామినేషన్లు ఉపసంహారణ

**24వార్డుల్లో పోటీచేస్తున్న మొత్తం అభ్యర్థులు 83**

**సిటీ టైమ్స్ -శామీర్ పేట :**

మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో 24 వార్డులుండగా మంగళవారం నామినేషన్ల ఉపసంహారణ చివరి తేది కావడంతో 19నామినేషన్లు అంతకుముందు రెండు రోజుల్లో 10 మొత్తం 29నామినేషన్లు ఉపసంహారించుకున్నారని బి ఎస్ పి 1, బిజెపి21, కాంగ్రెస్ 24, బి ఆర్ ఎస్ 24, జనసేన 1, ఇతర పార్టీల నుంచి 2 అలాగే స్వతంత్రులు 10 మంది మొత్తం 83మంది అభ్యర్థులు బరిలో ఉన్నారని ఎంసీ పల్లి మున్సిపల్ ఎన్నికల అసిస్టెంట్ అధికారి పవన్ కుమార్ తెలిపారు.





## బ్రెయిన్ సమస్యతో తల్లడిల్లుతున్న కొత్తూరు సువర్ణ

- మానవత్వం చూపే దాతల కోసం సువర్ణ ఎదురుచూపులు?
- బీసీ జేఏసీ ఆధ్వర్యంలో సహాయం అందించిన జనార్ధన్!
- దాతల్లారా... తక్షణమే స్పందించండి

హుజురాబాద్ ఫిబ్రవరి 4
సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి

హుజురాబాద్ మండలంలోని కనకలగిద్ద గ్రామానికి చెందిన బ్రెయిన్ లో బ్లెడ్ స్లాట్ వ్యాధి తో తీవ్ర అనారోగ్యానికి గురి అయిన కొత్తూరి సువర్ణజీవన్ కుమార్ కు హుజురాబాద్ బీసీ జేఏసీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు వారి స్వగృహానికి వెళ్లి ఆర్థిక సహాయము అందించడం జరిగినది. ఈ సందర్భంగా బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ..పేద కుటుంబానికి చెందిన కొత్తూరు జీవన్ కుమార్ లక్షల రూపాయలు అప్పుగా తెచ్చి గత సంవత్సరము హైదరాబాద్ లోని కేర్ హాస్పిటల్లో మెరుగైన శస్త్ర చికిత్స చేయించినప్పటికీ తన భార్య కొత్తూరి సువర్ణ పూర్తిగా కోలుకోలేదని ఆవేదన వ్యక్తం చేయడం చాలా బాధగా ఉందన్నారు. ఈ విషయం తెలుసుకున్న తాము వారి కుటుంబాన్ని సందర్శించి మా వంతుగా ఆర్థిక సహాయాన్ని అందించినప్పటికీఅనారోగ్యంతో బాధపడుతూ, లేవలేని స్థితిలో ఉన్నటువంటి కొత్తూరి సువర్ణ కుటుంబాన్ని ఆదుకోవ డానికి దాతలు, సంఘ సేవకులు సహృదయంతో ముందుకు రావాలని కోరుతూ 9492300284 సెల్ నెంబర్ కు విరాళాలు పంపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచుల ఫోరం హుజురాబాద్ మండలం అధ్యక్షులు వన్నాల శివాజీ, గౌరిశెట్టి మధురమ్మ ట్రస్ట్ నిర్వాహకులు గౌరీశెట్టి జగదీశ్వర్, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శిఇప్పకాయల సాగర్, తాళ్లపల్లి అమరేందర్, పల్లె సతీష్ గౌడ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రప్రతమంగా జమ్మికుంట హుజూరాబాద్ మునిసిపల్ పీఠాలను కైవసం చేసుకుంటాం

- కాంగ్రెస్ అభ్యర్థుల విజయం ఖాయమంటున్న అనేక సర్వేలు?
- హుజూరాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా
- గెలిపించండి... నిధులను తీసుకువచ్చే బాధ్యత తనది
- విలేకరుల సమావేశంలో ప్రణవ్ బాబు వెల్లడి

హుజురాబాద్ ఫిబ్రవరి 4 సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలను,అభివృద్ధి పనులను కొనసాగించామనీ దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కోరారు.మున్సిపల్ ఎన్నికల్లో అనుసరించాల్సిన విధానాలపై కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి,వారికి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఉచిత బస్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం,రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లు లాంటి అనేక సంక్షేమ పథకాలు అందజేశామని ఈ పథకాలను ప్రజలకు చెప్పాలని సూచించారు.ఎవ్వరూ అజాగ్రత్తగా ఉండొద్దని,గట్టిగా కష్టపడి విజయతీరాలకు చేరాలని సూచించారు.ఈ కార్యక్రమంలో హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపల్ అభ్యర్థులు,నాయకులు పాల్గొన్నారు.



# 30 మంది టిఆర్ఎస్ కౌన్సిలర్ అభ్యర్థుల పేర్లను ప్రకటించిన ఎమ్మెల్యే కౌశిక్

- కార్యకర్తల సమావేశంలో బీఫార్మ్స్ అందజేసిన ఎమ్మెల్యే

హుజురాబాద్ ఫిబ్రవరి 4
సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి



హుజురాబాద్ మునిసిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో పోటీ చేస్తే తమ పార్టీ అభ్యర్థులను స్థానిక శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి మంగళవారం సాయంత్రం అధికారికంగా ప్రకటించి బీఫామ్స్ తన చేతుల మీదుగా ఒక్కొక్క కౌన్సిలర్ కు అందజేయడం జరిగింది. పది సంవత్సరాలలో రెండు పర్యాయాలు జరిగిన జమ్మికుంట మున్సిపల్ ఎన్నికలలో టిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే మున్సిపల్ చైర్పర్సన్ గా పనిచేయడం జరిగిందని... ఈ పర్యాయం కూడా ముచ్చటగా మూడోసారి జమ్మికుంట హుజరాబాద్ మున్సిపాలిటీలపై టీఆర్ఎస్ జెండా ఎగురవేసే బాధ్యత మీ పైనే ఉందని ఎమ్మెల్యే కౌశిక్ ఈ సందర్భంగా బీఫార్మ్స్ అందుకున్న అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత మాజీ ముఖ్యమంత్రి అయినటువంటి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నేతృతంలో గత పదేళ్లలో హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలను ఎంతో అభివృద్ధి చేశామని.. ఆ విషయాలను ఓటర్లకు చెప్పవలసిన బాధ్యత మనందరిపై ఉందని ఆయన గుర్తు చేశారు. ఎమ్మెల్యే కౌశిక్ వార్డుల వారిగా ప్రకటించిన కౌన్సిలర్ పేర్లు ఈ విధంగా ఉన్నాయి. 1. గుంటి వెంకటమ్మ 2. సమీన్ గఫర్ 3. గందె శ్రీనివాస్ 4. ప్రతాప తార 5. కొత్తూరి మమత 6. బండ సింధుజ 7. బండ నరేష్ 8. గుండా అనూష 9. ఇల్లందుల మౌనిక 10. మోరే అన్నపూర్ణ 11. కొలిపాక అజయ్ 12. వర్ధినేని రవీందర్రావు 13. కొండ జీవిత 14. కేశ బోయిన స్వామి 15. బర్మావత్ యాదగిరి 16. మారేపల్లి సుశీల 17. బాబా షరీఫుద్దీన్ 18. ప్రతాప మంజుల 19. అపరాజ ముత్యం రాజు 20. కొయ్యడ శ్రీదేవి 21. వేముల గోవర్ధన్ 22. తలకొక్కుల సుశీల 23. ములుగు సృజన కుమారి 24. కేశ బోయిన ఓదెలు 25. వెన్నంపల్లి లావణ్య 26. కేసి రెడ్డి లావణ్య 27. తాళ్లపల్లి రజిత 28. దాసి కుమారస్వామి 29. ముక్క రమేష్ 30. పుల్లూరి శారద తదితర 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలకు పార్టీ బీఫార్మ్స్ అందజేయడం జరిగిందని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తెలిపారు. పోలింగ్ సమయం ఎంతో దూరంలో లేదని... ప్రతిక్షణం ప్రజల మధ్యన ఉంటూ భారీ మెజారిటీతో విజయం సాధించాలని అభ్యర్థులకు ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు చాలా స్పష్టమైన వైఖరితో ఉన్నారని.. హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలలో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకోవాలనే పట్టుదల అన్నివర్గాల ప్రజలలో బాహాటంగా కనిపిస్తున్నట్లు ఆయన వ్యాఖ్యానించారు.

# 30 వార్డుల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ప్రకటించి బి ఫామ్స్ అందజేసిన ప్రణవ్

- హుజురాబాద్ మున్సిపాలిటీ
- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల లిస్ట్ ఇదే!
- వీరిలో ఇద్దరు గెలుస్తారో వేచి చూడాల్సిందే?

హుజరాబాద్ ఫిబ్రవరి 4
సిటీ డాన్స్ ప్రత్యేక ప్రతినిధి



హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మంగళవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కొంతమంది సీనియర్లకు చివరి నిమిషంలో చోటుదక్కకపోవడంతో వారు తీవ్ర మనోవేదనకు గురై నిశ్శబ్దంగా ఉండిపోయారు. ముఖ్యంగా హుజురాబాద్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వేముల పుష్పలత తనకు టికెట్ రాలేదని తెలియగానే షాక్ కు గురై కంటతడి పెట్టినట్లు సమాచారం. ఇదే పరిస్థితి మైనార్టీ నాయకుడైన అప్సర్ కు కూడా ఎదురైనట్లు తెలుస్తోంది. జమ్మికుంటలో కూడా ఇలాంటి ఘటనలే జరిగినట్లు కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలిసింది. 1. మేకల స్వరూప 2. ఫర్హీం సుల్తానా 3. రావుల ప్రభాకర్ 4. బద్దుల ఉపేంద్ర 5. సొల్లు సునీత 6. సొల్లు దశరథం 7.మిడిగిరి వినీత 8. గూడూరి అంజలి 9. ఇల్లందుల సమ్మయ్య 10. శనిగరపు మౌనిక 11. జున్నోజు భాస్కర్ 12. జూపాక సంపత్ 13. సంద మల్ల పుణ్య 14. వజ్జేపల్లి వెంకటేశ్వర్లు 15. బానోతు వెంకటస్వామి 16. బండ వెన్నెల 17. మహమ్మద్ కాలిక్ 18. జమాల్పూర్ రాణి 19. పద్యాల సతీష్ కుమార్ 20. చింత నిర్మల 21. గుర్రం హరిబాబు 22. వడ్లూరి శ్రీలేఖ 23. మోతే శారద 24. నాంపల్లి శ్రీనివాస్ 25. మండ శ్రీలత 26. పుల్లూరి శ్రీకాంత్ 27. కోయల్ కార్ భారతి 28. తాళ్ల పెల్లి రమేష్ 29. బోరగాల మొగిలి 30. రొంటాల సుహాసిని ఇలా కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది అభ్యర్థులను 30 మున్సిపాలిటీలలో పోటీ చేయడం కోసం ఎంపిక చేసి ఈరోజు అంతిమంగా బీఫామ్స్ ఇవ్వడం జరిగిందని ప్రణవ్ ప్రకటించారు. వివిధ కారణాలతో... వివిధ సమీకరణాలతో... పార్టీకి అందిన వివిధ రకాల సర్వేల కారణంగా కొంతమందికి టికెట్లు చివరి నిమిషంలో రాని విషయం తనకు తెలుసునని... ఇది ఎవరో చేసింది కాదని... పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తాను న్యాయం న్యాయం చేస్తానని... పార్టీలో ఎవరి సత్తా ఏమిటో తనకు స్వయంగా తెలుసునని... ప్రభుత్వం మరో రెండున్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని.. అందువల్ల టికెట్లు లభించిన వారు అసంతృప్తి పడవలసిన అవసరం లేదని.. పార్టీ పరంగా అలాంటి వారందరికీ మంచి అవకాశాలు దక్కే విధంగా తాను ప్రయత్నిస్తారని ప్రణవ్ బాబు ఈ సందర్భంగా వెల్లడించారు. టికెట్లు పొందిన అభ్యర్థులు క్షణం కూడా తీరిక లేకుండా ఓటర్లను మంచి మనసుతో ఆకర్షించాలని.. ప్రభుత్వ పథకాలను ఇంటింటికి వెళ్లి చివరి నిమిషం వరకు తెలియజేయాలని... అంది వచ్చిన అవకాశాలను చేజార్చుకున్నట్లైతే భవిష్యత్తులో మళ్లీ అవకాశాలు లభించడం కష్టమనే విషయాన్ని పోటీ చేస్తున్న 30 మంది అభ్యర్థులు
ప్రతిక్షణం గుర్తుంచుకోవాలని... విజేతలుగా నిలిచి తన వద్దకు రావాలంటూ బీఫార్మ్స్ పొందిన అభ్యర్థులకు ప్రణవ్ బెస్ట్ ఆఫ్ లక్ చెప్పడం జరిగింది.

# చివరి నిమిషంలో ప్రణవ్ నేతృత్వంలో కాంగ్రెస్ లో చేరిన చింతా శ్రీనివాస్

- తను టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన!
- శ్రీను సతీమణి నిర్మల పేరును ఖరారు చేసిన "ప్రణవ్"

హుజురాబాద్ ఫిబ్రవరి4
సిటీ టైమ్స్ ప్రత్యేక ప్రతినిధి



కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలలో అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న సీనియర్లకు చివరి నిమిషంలో చుక్కెదురైనట్లు వార్తలు వెలువడుతున్నాయి. జమ్మికుంట హుజరాబాద్ ఈ రెండు మున్సిపాలిటీలో కూడా ఇలాంటి సమస్య ఉత్పనమైనట్లు ఆ పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు మంగళవారం సాయంత్రం టికెట్లు కేటాయింపు తర్వాత తమ అసహనాన్ని.. అసంతృప్తిని బాహాటంగా వ్యక్తం చేయడం గమనార్హం. చాలా సంవత్సరాలుగా టిఆర్ఎస్ పార్టీని నమ్ముకున్న తనకు టికెట్ చివరి నిమిషంలో నిరాకరించారని... కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడనై నియోజకవర్గ పార్టీ ఇంచార్జి ప్రణవ్ నేతృతంలో ప్రణవ్ నివాసంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు 20వ వార్డుకు చెందిన చింత శ్రీనివాస్ మీడియాతో తెలిపారు. శ్రీనివాస్ చురుకైన కార్యకర్త అనే విషయం తనకు తెలుసునని... ప్రజలలో.. ముఖ్యంగా 20 వార్డులో మంచి పలుకుబడి ఉన్నందున చింత శ్రీనివాస సతీమణి శ్రీమతి చింత నిర్మాణం అవార్డు నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలోకి దింపడానికి నిర్ణయించుకొని ఈరోజు బీఫామ్ కూడా అందజేయడం జరిగిందని శ్రీను చేరిక అనంతరం ప్రణవ్ విలేకరులకు తెలిపారు. తాను... తన సతీమణి ఇకపై కాంగ్రెస్ పార్టీ రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించడం జరుగుతుందని... మొదటి పర్యాయం మునిసిపల్ ఎన్నికలలో తన సతీమణి చింత నిర్మల పోటీ చేస్తున్నందున 20వ వార్డు ప్రజలు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా చింత శ్రీనివాస్ తన కాలనీ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తరుణ గెలిపించినట్లయితే నిరంతరం ప్రజల మధ్యన ఉంటానని... చిన్న చిన్న సమస్యలు అయితే తాను పరిష్కరిస్తానని... అధికారులతో తరచుగా సంప్రదింపులు చేస్తూ కాలనీ సమస్యలను పరిష్కరిస్తారని.. సమస్యలు పెద్దవిగా ఉన్నప్పుడు పార్టీ అధినేత ప్రణవ దృష్టికి తీసుకువెళ్లి ఆయా సమస్యలను నెరవేర్చడానికి చివరి నిమిషం వరకు ప్రయత్నిస్తానని ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నుండి బీఫామ్ పొందిన చింత నిర్మల శ్రీనివాస్ పత్రిక ముఖంగా ప్రకటించారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మరో రెండున్నర సంవత్సరాల పాటు అధికారంలో ఉంటుందని.. అందువల్ల సమస్యలు పరిష్కరించుకోవడానికి ఇది చక్కని అవకాశంగా ప్రతి ఓటరు గుర్తుంచుకొని కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న అభ్యర్థులను మంచి మెజారిటీతో గెలిపించుకోవాలని చింత నిర్మల ఈ సందర్భంగా 20వ వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. చింత శ్రీనివాస్ నిర్మల కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ప్రణవ్ వెంట సింగాపురం మాజీ సర్పంచ్ సుగుణాకర్ రెడ్డి... హుజురాబాద్ మునిసిపల్ మాజీ చైర్పర్సన్ వడ్లూరి విజయకుమార్ (బ్రహ్మచారి).. హుజురాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరి స్వామి రెడ్డి.. హుజురాబాద్ మండల ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు.. మాజీ ఎంపిటీసీ అయినటువంటి తొగరు సదానందం.. కొలిపాక శంకర్... తాళ్లపల్లి రమేష్.. ఇతర అనేకమంది కాంగ్రెస్ కార్యకర్తలు ఈ చేరికల సందర్భంగా పాల్గొన్నారు.

# కడియం శ్రీహరికి స్పీకర్ నోటీసులు

- మరో ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు పెండింగ్‌లోనే

హైదరాబాద్, సిటీ టైమ్స్

తెలంగాణ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తున్న పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలన్న డిమాండ్‌పై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వేగంగా అడుగులు వేస్తున్నారు. ఈ క్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి స్పీకర్ కార్యాలయం నుండి అధికారికంగా నోటీసులు జారీ అయ్యాయి. ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై దాఖలైన అనర్హత పిటిషన్‌పై విచారణ చేపట్టేందుకు స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్ణయించారు. ఇందులో భాగంగా రేపు ఉదయం 11 గంటలకు అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో విచారణకు హాజరు కావాలని కడియం శ్రీహరికి నోటీసులు పంపారు. బీఆర్ఎస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి, ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరడం ఫిరాయింపుల నిరోధక చట్టం కిందకు వస్తుందని, కావున ఆయనపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద స్పీకర్‌కు పిటిషన్ సమర్పించారు. ఈ విచారణకు పిటిషన్ దారుడైన కేపీ వివేకానందకు కూడా నోటీసులు జారీ అయ్యాయి. రేపు జరగబోయే ఈ విచారణ అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ విచారణకు ఇరు పక్షాలకు సంబంధించిన న్యాయవాదులు హాజరు కావాలని స్పీకర్ నోటీసులో స్పష్టంగా పేర్కొన్నారు. కడియం శ్రీహరి తరపున , బీఆర్ఎస్ పార్టీ తరపున న్యాయవాదులు స్పీకర్ ముందు తమ వాదనలను వినిపించనున్నారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్ పరిశీలించి, తదుపరి నిర్ణయం తీసుకోనున్నారు.
రాష్ట్రంలో కేవలం కడియం శ్రీహరి మాత్రమే కాకుండా, మరికొంత మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు కూడా స్పీకర్ వద్ద పెండింగ్‌లో ఉన్నాయి. ఇప్పటికే ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు సంబంధించిన విచారణ కూడా జరుగుతోందని, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ విషయంలో జడ్జిమెంట్ రావాల్సి ఉందని సమాచారం. వీరందరిపై విచారణ పూర్తి చేసి, స్పీకర్ ఒకేసారి తుది నిర్ణయం లేదా జడ్జిమెంట్‌ను వెలువరించే అవకాశం ఉందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. మొత్తం ఎనిమిది మంది ఎమ్మెల్యేలపై ఇటువంటి పిటిషన్లు ఉండగా, ఇప్పటికే ఏడుగురికి సంబంధించిన ప్రక్రియ వివిధ దశల్లో ఉందని తెలుస్తోంది.





www.citytimesnews.com
GENERAL NEWS
epaper.citytimesdaily.com
సిటీటైమ్స్
బుధవారం ⁝ హైదరాబాద్
04.02.2026






# లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు 5 స్టార్ రేటింగ్

**- స్కూల్ ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 03, (సిటీ టైమ్స్):**

ఆబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ కు ఇండియా స్టార్ రేటెడ్ స్కూల్ ఆఫ్ ఇండియా 2025 గుర్తింపు కింద ప్రతిష్టాత్మకమైన 5 స్టార్ రేటింగ్ లభించిందని ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ పి తెలిపారు. అదేవిధంగా ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను విద్యా రంగ అభివృద్ధి, పాఠశాల సంస్కృతి, ఆదర్శప్రాయమైన ప్రయత్నాలను, గుర్తించి ఈ సంస్థకు మార్గదర్శకులు అనే మరో అవార్డు లభించిందని ఆయన పేర్కొన్నారు. ప్రిన్సిపల్ బ్రదర్ ఆంటోనీ పి తరపున ఈ అవార్డును ప్రముఖ విద్యావేత్త డాక్టర్ ప్రియదర్శిని, డాక్టర్ కునాల్ ఆనంద్, శ్రీ గోయాంకాల చేతులు మీదుగా సీనియర్ ఫ్యాకల్టీ కే సంపత్ కుమార్ అందుకున్నారు. ఈ మేరకు మంగళవారం అబిడ్స్ లోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరు సమావేశంలో ప్రిన్సిపాల్ బ్రదర్ ఆంటోనీ పి, సీనియర్ ఫ్యాకల్టీ కే సంపత్ కుమార్ లు అవార్డుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈనెల 1వ తేదీన న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో 5 స్టార్ రేటింగ్ అవార్డు తమ లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలకు రావడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తమ పాఠశాలలో విద్యా నైపుణ్యం, స్థిరమైన అభివృద్ధి, పట్ల తమ పాఠశాల, నిబద్ధతతో విద్యార్థులకు మెరుగైన విద్యను బోధిస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్నామన్నారు. ఈ అవార్డు తమ పాఠశాలకు రావడం తమ బాధ్యతను మరింత గుర్తు చేస్తుందన్నారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని అవార్డులను సాధించేందుకు తాము కృషి చేస్తామన్నారు. ఈ పాఠశాలలో, కరస్పాండెంట్ బ్రదర్ జేకప్, బ్రదర్ అపోలీ డిసోజా, ఉపాధ్యాయుల సమిష్టి కృషితో ఈ అవార్డు లభించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు.

# నగరాల్లో వ్యాధులపై నిఘా మరింత బలోపేతం

**- ఎంఎస్‌యూ సిబ్బందికి మూడు రోజుల సంయుక్త శిక్షణ ప్రారంభం**

**హైదరాబాద్,ఫిబ్రవరి 03,(సిటీ టైమ్స్):**



నగర ప్రాంతాల్లో ప్రజారోగ్య భద్రతను మరింత పటిష్టం చేయడానికి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మెట్రోపాలిటన్ సర్వైలెన్స్ యూనిట్ (ఎంఎస్‌యూ) సిబ్బందికి మూడు రోజుల సంయుక్త ఇండక్షన్ శిక్షణ కార్యక్రమం మంగళవారం జూబ్లీహిల్స్‌లోని డా. ఎంసీఆర్ హెచ్ఆర్‌డీ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రారంభమైంది. హైదరాబాద్‌తో పాటు బెంగళూరు, థానే నగరాలకు చెందిన ఎంఎస్‌యూ సిబ్బంది ఈ శిక్షణలో పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల 5వ తేదీ వరకు కొనసాగనుంది. ఈ కార్యక్రమానికి హాజరైన జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ మాట్లాడుతూ నగరాల్లో వ్యాధుల నివారణ, నియంత్రణలో ఎంఎస్‌యూ సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. వ్యాధుల వ్యాప్తిపై సత్వర సమాచారం సేకరణ, ధృవీకరణతో పాటు తక్షణ చర్యలు చేపట్టడం వారి ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. నీటి ద్వారా వ్యాపించే ఆక్యుట్ డయేరియా, కలరా, వైరల్ హెపటైటిస్ వంటి వ్యాధులు, దోమల ద్వారా వ్యాపించే డెంగ్యూ, చికున్‌గున్యా, మలేరియా వంటి వ్యాధుల పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని కమిషనర్ సూచించారు.ఫుడ్ పాయిజనింగ్, జూనోటిక్ వ్యాధుల నియంత్రణలో 'వన్ హెల్త్' విధానాన్ని అనుసరించాల్సిన అవసరం ఉందన్నారు. మురికివాడలు, అధిక జనసాంద్రత ప్రాంతాలు, వలస కార్మికులు నివసించే ప్రాంతాల్లో వ్యాధుల వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, అక్కడ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కమిషనర్ సిబ్బందికి సూచించారు. ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎంఏబీహెచ్ఐఎం) కింద ఏర్పాటు చేసిన ఎంఎస్‌యూ హైదరాబాద్ నగర వ్యాధుల పర్యవేక్షణకు కేంద్రంగా పనిచేస్తోందని తెలిపారు. 17 పోస్టులకు గాను ఇప్పటికే 14 మందిని నియమించగా, మిగిలిన ఖాళీలను త్వరలో భర్తీ చేయనున్నట్లు వెల్లడించారు. కొత్తగా నియమితులైన సిబ్బందికి శాఖాపరమైన శిక్షణ కొనసాగుతోందన్నారు. నారాయణగూడలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్ (ఐపీఎం)లో ప్రయోగశాల సేవలు అందుబాటులో ఉన్నాయని, బయోసేఫ్టీ లెవల్ 2 పరికరాల కొనుగోలు ద్వారా మరింత బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. హరిహర కళాభవన్‌లో ఏర్పాటు చేస్తున్న కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా వ్యాధుల పర్యవేక్షణ, స్పందన చర్యలు వేగవంతం అవుతాయని వివరించారు. హైదరాబాద్‌లో డెంగ్యూ కేసుల పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా రూపొందించిన వెక్టర్ బోర్న్ డిసీజ్ యాప్ ద్వారా రియల్‌టైమ్‌లో కేసుల గుర్తింపు, జీఐఎస్ మ్యాపింగ్, ఫీల్డ్ స్థాయిలో చర్యలు సమర్థంగా అమలవుతున్నాయని తెలిపారు. మూడు రోజుల శిక్షణలో భాగంగా ఇంటిగ్రేటెడ్ హెల్త్ ఇన్ఫర్మేషన్ ప్లాట్‌ఫామ్ (ఐహెచ్ఐపీ)పై ప్రత్యక్ష శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎపిడెమియాలజీ పరిశోధనలు, వ్యాధి ప్రబలత కేస్ స్టడీస్, డేటా భద్రత, రిస్క్ కమ్యూనికేషన్, కమ్యూనిటీ అవగాహన, ప్రజారోగ్య చట్టపరమైన అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ప్రజారోగ్య పరిరక్షణ ఒకే శాఖ బాధ్యత కాకుండా ఆరోగ్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, పశుసంవర్ధక, పర్యావరణ శాఖల సమిష్టి కృషితో సాధ్యమవుతుందని కమిషనర్ తెలిపారు. ఈ శిక్షణ ద్వారా పరస్పర సమన్వయం పెంపొందించుకోవాలని సూచించారు. తెలంగాణా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు , ప్రధాన శాఖల ఉన్నత అధికారులు, సీనియర్ అధికారులు పాల్గొని, పట్టణ ప్రజల ఆరోగ్య రక్షణలో బలమైన పర్యవేక్షణ , తక్షణ వైద్య సేవలు అందించుటలో నిర్వహించవలసిన వ్యవస్థల ప్రాముఖ్యత గురించి తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్‌లు హేమంత కేశవ్ పాటిల్, రఘు ప్రసాద్, జోనల్ కమిషనర్ ప్రియాంక అల, జాయింట్ డైరెక్టర్ డా. శుభాంగి కుల్సంగే, డా. ప్రదీప్ అవాటే (ఎంఎస్‌యూ), రీజినల్ డైరెక్టర్ డాక్టర్ అనురాధ, చీఫ్ మెడికల్ ఆఫీసర్ (హెల్త్) డా. పద్మజ,చీఫ్ వెటర్నరీ అధికారి డాక్టర్ వకీల్ , ఎఎం ఒహెచ్ లు పాల్గొన్నారు

# కడుపులో ఉన్న బిడ్డకు కూడా సంక్షేమం అందించిన ఘనత కె.సి.ఆర్.ది





**- జిల్లా సాధనతో ఉపాధి అవకాశాలు పెరిగి ప్రజల జీవన ప్రమాణాలలో అభివృద్ధి**

**- గత అభివృద్ధికి అండగా నిలిచి గులాబీ జెండా రెపరెపలాడించాలి**

**- పార్టీ నిర్ణయాన్ని ధిక్కరించిన వారికి ఇకపై పార్టీతో సంబంధం లేదు**

**- మున్సిపల్ ఎన్నికల ప్రచార భేరి మోగించిన**

**- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి బ్యూరో సిటి టైమ్స్ జనవరి 03**

మున్సిపల్ ఎన్నికల సందర్భంగా 5, 18,19,20,21వార్డుల అభ్యర్థులు గోర్ల.ప్రేమ్ కుమార్,మదన్,మురళీ సాగర్,సునీల్ వాల్మీకి,పుట్ట.ఆంజనేయులు తరపున గాంధీనగర్ వీధిలో "కార్నర్"మీటింగ్ ద్వారా ప్రచారం నిర్వహించారు .పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలను ఉద్దేశించి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాత పట్టణాన్ని రోడ్ల విస్తరణ,నల్ల చెరువు దురస్తు,మాత శిశు సంక్షేమ కేంద్రం,క్రిటికల్ కేర్ సెంటర్,వంటి అభివృద్ధి పథకాలు తెచ్చి కొత్త పట్టణానికి ధీటుగా తీర్చిదిద్దాం అని అన్నారు.
సౌకర్యాలు పెరగడంతో భూముల విలువలు పెరికి ప్రజలు ఆర్థికంగా ఎదిగారని ఇవన్ని ముందు చూపుతో చేశామని అన్నారు. చేసిన అభివృద్ధిని కాపాడుకోలేని దుస్థితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నదని



రెండేండ్లలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదని ప్రజల్లో ఆలోచించి అండగా నిలిచి బి.ఆర్.ఎస్ మరియు మిత్ర పక్షాల అభ్యర్థులను గెలిపించి గులాబీ జెండా రెపరెపలాడించాలి అని పిలుపునిచ్చారు. మహిళలకు 2500,తులం బంగారం, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు విద్యార్థులకు విద్యా బరోసా విద్యార్థినులకు స్కూటీలు ధాన్యానికి బోనస్ గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతు భరోసా రైతు రుణ మాఫీ రైతు బీమా,ఆసరా పింఛన్లు,ఆటో కార్మికులకు బకాయిలు చెల్లించలేని కాంగ్రెస్ పార్టీకి బుద్ధిచెప్పలని అన్నారు. నిరంజన్ రెడ్డికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభించింది.



# హుజురాబాద్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షురాలు పుష్పలతకు దక్కని కాంగ్రెస్ టికెట్!

**- కన్నీటి పర్యంతమైన పుష్పలత**

**- ప్రణవ్ నాయకత్వంలో సమర్థవంతంగా పనిచేశా : పుష్పలత వెల్లడి**

**హుజురాబాద్ ఫిబ్రవరి 4 సిటీ టైం ప్రత్యేక ప్రతినిధి**

హుజరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు.. పార్టీ ఇన్చార్జి ప్రణవ్ బాబు నాయకత్వంలో గత రెండున్నర సంవత్సరాలుగా ఆయన ఆధ్వర్యంలో తాను క్రమశిక్షణకు కట్టుబడి.. పార్టీ ఆదేశాలతో జరిగే ప్రతి కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని... ప్రతి కార్యక్రమానికి తనతోపాటు మండలంలోని కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న మహిళా ప్రతినిధులను ప్రతి కార్యక్రమంలో పాల్గొనేలా శ్రద్ధ తీసుకున్నానని... అయినప్పటికీ మున్సిపల్ ఎన్నికలలో తనకు పార్టీ టికెట్ లభించకపోవడం పట్ల ఆమె తీవ్ర దిగ్భ్రాంతికి.. మనోవేదనకు గురయ్యారు. మంగళవారం రాత్రి ఆమె విలేకరులతో మాట్లాడుతూ తనకు ఏ రకంగా చూసిన టికెట్ వస్తుందని భావించి గత కొన్ని రోజులుగా తన వార్డులో ప్రచారాన్ని మొదలు పెట్టానని.. చివరి నిమిషంలో టికెట్ ఇవ్వడం లేదనే వార్త తెలుసు అవాక్కయ్యానని పేర్కొన్నారు. ఏ కారణం చేత తనకు టికెట్లు లభించలేదో అంతుచిక్కడం లేదని.. పలానా కారణం చేత టికెట్ ఇవ్వడంలేదని ముందుగా చెబితే బాగుండేదని ఆమె అభిప్రాయపడ్డారు. తమ కుటుంబం మొదటి నుండి కాంగ్రెస్ పార్టీలో చురుకగా పనిచేస్తున్నదని... తమ కాలనీలోనే కాదు.. హుజరాబాద్ మండలంలో.. హుజరాబాద్ నియోజకవర్గంలో తమ కుటుంబానికి... కాంగ్రెస్ పార్టీకి ఎంతటి విడదీయరా అని అనుబంధం ఉన్నదో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు.. నాయకులకే కాదు ఇతర పార్టీల వారికి కూడా తెలుసునని వేముల పుష్పలత కన్నీటి పర్యంతం అవుతూ తన మనోవేదనను వెల్లడించారు. ఇటు కుటుంబాన్ని చూసుకుంటూ.. పార్టీ ఆధ్వర్యంలో జరిగే ప్రతి కార్యక్రమంలో తాను పాల్గొనడం జరిగిందని.. ఏనాడు కూడా ఏ ఒక్క కార్యక్రమాన్ని మిస్ చేసుకోలేదని ఆమె గుర్తు చేశారు. గత పది సంవత్సరాల కాలంలో వివిధ పార్టీలకు చెందిన కీలకమైన నాయకులు తమ తమ పార్టీలలోకి రావాలంటూ ఆహ్వానించినప్పటికీ... పదవులు అప్పగిస్తామని హామీలు ఇచ్చినప్పటికీ తమ కుటుంబం కాంగ్రెస్ పార్టీని వీడకుండా అంటిపెట్టుకొని ఉంటున్న విషయాన్ని ఆమె ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తో కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన "సంబంధాలు తప్ప"ఇతరత్రా వ్యవహారాలు ఏముంటాయని ఆమె ఈ సందర్భంగా ప్రశ్నించారు. ప్రణవ్ బాబు హుజురాబాద్ నియోజకవర్గ పార్టీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన నాటి నుండి జరిగిన ఏ ఒక్క కార్యక్రమంలో తాను పాల్గొనలేదని పార్టీలోని కార్యకర్తలు ఎవరైనా నిరూపించగలరా? అని పుష్పలత ప్రశ్నించారు. ఏళ్ల తరబడిగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న తాను టికెట్ రానంతమాత్రాన వేరే పార్టీలోకి వెళ్లే ప్రసక్తే లేదని... ఆరు నూరైనా కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతానని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. ఇదిలా ఉండగా పుష్పలతకు టికెట్ రాని విషయం తెలియగానే ఆమె వార్డుకు చెందిన అనేక మంది మహిళలు.. ఆమె అనుచరులు.. కార్యకర్తలు ఆమె ఇంటికి చేరుకోవడంతో ఉద్విగ్న వాతావరణం ఏర్పడింది. వారందరిని చూసి ఆమె ఒక్కసారిగా కన్నీటి పర్యటన అవడం గమనార్హం.

# జైలు వ్యాన్‌లో వచ్చి ఎమ్మెల్యేగా ప్రమాణం

**బీహార్ డాన్.. అనంత్ కుమార్ సింగ్**

**బిహార్, సిటీ టైమ్స్**

బీహార్ రాజకీయాల్లో మరోసారి బాహుబలి మార్క్ కనిపించింది. డాన్ నుంచి రాజకీయ నాయకుడిగా మారిన అనంత్ కుమార్ సింగ్.. మంగళవారం బీహార్ అసెంబ్లీలో ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఆయన ఒక సాధారణ ప్రజా ప్రతినిధిలా కాకుండా.. భారీ భద్రత మధ్య జైలు వాహనంలో అసెంబ్లీకి చేరుకోవడం రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది.

**జైలు నుంచే శాసనసభకు..**

మొకామా నియోజకవర్గం నుంచి జేడీయూ టిక్కెట్‌పై గెలిచిన అనంత్ కుమార్ సింగ్.. ప్రస్తుతం దులార్‌చంద్ యాదవ్ హత్య కేసులో నిందితుడిగా పాట్నాలోని బేర్ జైలులో శిక్ష అనుభవిస్తున్నారు. ఎమ్మెల్యేగా గెలిచినప్పటికీ.. ఆయన జైలులో ఉండటంతో ప్రమాణ స్వీకారంపై ఇన్నాళ్లూ సందిగ్ధత నెలకొంది. అయితే ఎంపీ, ఎమ్మెల్యేల కేసుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కోర్టు న్యాయమూర్తి ప్రవీణ్ కుమార్ మాలవీయ.. తాజాగా ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారానికి అనుమతిని ఇచ్చారు. దీంతో పోలీసులు ఆయన్ను నేరుగా జైలు వాహనంలోనే అసెంబ్లీ హాలుకు తీసుకు వచ్చారు.

ప్రమాణం తర్వాత పొలిటికల్ పంచ్‌లు

పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఎమ్మెల్యేగా ప్రమాణం చేసిన అనంతరం అనంత్ కుమార్ సింగ్ తనదైన శైలిలో వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పాలనను ఆకాశానికెత్తిన ఆయన.. అదే సమయంలో ప్రతిపక్ష నాయకుడు తేజస్వీ యాదవ్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మొకామా ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, జైలులో ఉన్నా అభివృద్ధి ఆగదని ధీమా వ్యక్తం చేశారు. ప్రమాణ స్వీకారం ముగిసిన వెంటనే.. అధికారులు ఆయనను తిరిగి జైలుకు తరలించారు.

**అసలు ఏ కేసులో ఈయన శిక్ష అనుభవిస్తున్నారు?**

2025 అక్టోబర్‌లో బీహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జరుగుతున్న సమయంలో ప్రత్యర్థి గ్యాంగ్‌స్టర్ దులార్‌చంద్ యాదవ్ కాల్పుల్లో మరణించారు. ఈ హత్య వెనుక అనంత్ సింగ్ హస్తం ఉందనే ఆరోపణలతో పోలీసులు ఆయన్ను అరెస్ట్ చేశారు. ఎన్నికలకు ముందే జైలుకు వెళ్లినప్పటికీ.. జైలు నుంచే పోటీ చేసి మొకామా ఓటర్ల మద్దతుతో ఘన విజయం సాధించారు. గతంలో ఆయన బెయిల్ దరఖాస్తును కింది కోర్టు తిరస్కరించడంతో ఆయన సభ్యత్వం ప్రమాదంలో పడుతుందని భావించారు. కానీ తాజా కోర్టు ఉత్తర్వులతో ఆయనకు ఊరట లభించింది. అయితే హత్య కేసులో ఇంకా బెయిల్ లభించకపోవడంతో ఆయన జైలు నుంచే ఎమ్మెల్యేగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుంది.





## బడ్జెట్ పై ప్రతిపక్షాలది

# తప్పుడు ప్రచారం

- ఉచితాల కోసమే అన్నట్లు చేస్తున్నరు: కిషన్ రెడ్డి
- ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి
- దోహదపడేలా బడ్జెట్ ఉంది
- ఎన్నికల కోసం కాకుండా
- వికసిత్ భారత్-2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

ప్రజలు ఆశిస్తున్న సుస్థిర ప్రగతికి దోహదపడేలా బడ్జెట్ ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం కాకుండా వికసిత్ భారత్2047 కోసం పెట్టిన బడ్జెట్ ఇది అని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉచితాలు ప్రవేశ పెట్టడం కోసమే బడ్జెట్ అన్నట్లుగా రాజకీయ పార్టీలు ప్రజల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీబీ జీ రామ్ జీ పథకాన్ని నిర్వీర్యం చేశారంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఆ పథకానికి బడ్జెట్‌లో 9శాతం అధిక నిధులు కేటాయించారని చెప్పారు. వస్త్ర ఉత్పత్తి పరిశ్రమలకు ఈ బడ్జెట్ ద్వారా లబ్ధి చేకూరుతుందన్నారు.

ప్రతి జిల్లాకూ బాలికల వసతి గృహం రాబోతున్నట్లు కిషన్‌రెడ్డి చెప్పారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద తెలంగాణకు 4.30లక్షల ఇళ్లు కేటాయించామన్నారు. హైదరాబాద్ రైల్వే హబ్ కాబోతుందన్నారు. మేడారం జాతరకు కేంద్రం 3.70 కోట్లు కేటాయించిందన్నారు. నైనీ బొగ్గు గనుల వ్యవహారంలో మంత్రులు రెండు వర్గాలుగా విడిపోయారని విమర్శించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ దగా వల్లే సింగరేణి భ్రష్టు పట్టిందని ఆరోపించారు. సింగరేణిని ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా కేసీఆర్ మార్చుకున్నారని.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌గా మార్చుకుందని కిషన్‌రెడ్డి విమర్శించారు.

## చిరంజీవిని కలిసిన

# మంత్రి కొండా సురేఖ

- వీడియో, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్
- భేటీపై నో క్లారిటీ
- మర్యాదపూర్వకంగాకలిసినట్లు కొండా సురేఖ ట్వీట్

**హైదరాబాద్, సిటీ టైమ్స్**

మెగాస్టార్ చిరంజీవిని తెలంగాణ దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ కలిశారు. ఈ క్రమంలోనే హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లో ఉన్న చిరు ఇంటికి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. తన వెంట తీసుకువచ్చిన ఆంజనేయుడి చిత్ర పటాన్ని ఆయనకు బహూకరించారు. కొండా సురేఖ తన కుమార్తె సుస్మితతో కలిసి మెగాస్టార్ ఇంటికి వెళ్లడం గమనార్హం. అయితే ఆమె ఎందుకు చిరంజీవిని కలిశారు అనేది మాత్రం వెల్లడించలేదు. పైగా ఈ భేటీకి సంబంధించిన ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన మంత్రి కొండా సురేఖ.. కేంద్ర మాజీమంత్రి అంటూ మెగాస్టార్ చిరంజీవిని సంబోధించడం గమనార్హం.

చిరంజీవిని కలిసిన కొండా సురేఖ .. ఆయనకు ఇష్టమైన ఆంజనేయస్వామి చిత్రపటాన్ని అందించారు. ఆ తర్వాత కొద్దిసేపు చిరంజీవితో భేటీ అయ్యారు. కొండా సురేఖ వెంట ఆమె కూతురు కొండు సుస్మిత కూడా ఉన్నారు. చిరంజీవితో భేటీ అయిన వీడియో, ఫోటోలను మంత్రి తన సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఇక అదే పోస్ట్‌లో చిరంజీవిని ఆమె మాజీ కేంద్రమంత్రి అంటూ పేర్కొనడం ఇప్పుడు సర్వత్రా ఆసక్తిని కలిగిస్తోంది.

గతంలో ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరంజీవి.. ఆ తర్వాత తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేసి.. రాజ్యసభకు ఎన్నికై కేంద్రమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటున్న చిరంజీవి.. తాను ఇక నుంచి రాజకీయాల్లోకి తిరిగి వచ్చే ప్రసక్తి లేనేలేదని ఇప్పటికే గతంలో పలుమార్లు క్లారిటీ కూడా ఇచ్చారు.

ఈ క్రమంలోనే ప్రస్తుతం తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి చెందిన కొండా సురేఖ.. చిరంజీవిని మర్యాదపూర్వకంగా కలిసి భేటీ కావడం వెనుక ఏదైనా కారణం ఉందా అనే అనుమానాలు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. అయితే చిరంజీవి మాత్రం రాజకీయాల్లోకి రారని సంబంధిత వర్గాలు ఇప్పటికే కుండబద్ధలు కొట్టి చెప్పేశాయి.

ఇక చిరంజీవిని కొండా సురేఖ కలిసిన ఫోటోలు, నెట్టింట వైరల్ కావడంతో నెటిజన్లు రకరకాల కారణాలు చెబుతున్నారు. ఇటీవలె రామ్ చరణ్‌ఉపాసన దంపతులకు కవల పిల్లలు జన్మించిన సంగతి తెలిసిందే. అయితే దానికి సంబంధించి కొండా సురేఖ శుభాకాంక్షలు చెప్పేందుకు వెళ్లారని పలువురు నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. మరోవైపు.. చిరంజీవికి కొండా సుస్మిత ఫ్యాన్ అని.. అందుకే ఆయనను కలిసేందుకు తన తల్లితో కలిసి వెళ్లారని మరికొందరు కామెంట్లు చేస్తున్నారు.





# మా సహనమే గెలిపించింది





- భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోంది

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు.

దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు.అమెరికాతో భారత్ కుదుర్చుకున్న చారిత్రక వాణిజ్య ఒప్పందంపై ఎన్డీఏ సమావేశంలో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. భారత్‌పై అమెరికా విధించిన సుంకాలపై ఎన్ని విమర్శలు వచ్చినా.. సహనంతో ఉన్నానని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఆ సహనమే ఇప్పుడు దేశానికి మంచి ఫలితాలను తీసుకువచ్చిందన్నారు. అగ్రరాజ్యంతో చేసుకుంటున్న ఈ ఒప్పందం అనుకూలమైన ఆర్థిక వాతావరణాన్ని సృష్టించిందని వెల్లడించారు. వాణిజ్య చర్చలపై ప్రభుత్వ స్థిరమైన వైఖరికి ఇది నిదర్శనమన్నారు. ప్రపంచ దేశాల మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తతల వల్ల ఎన్నో దేశాలు వాణిజ్యపరంగా సమస్యలు ఎదుర్కొంటున్నప్పటికీ.. భారత్ మాత్రం ప్రయోజనం పొందుతోందన్నారు. దేశంలో పారిశ్రామిక వృద్ధిని బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం నిరంతరం చర్యలు తీసుకుంటోందని మోదీ పేర్కొన్నారు. కొంతకాలంగా అమెరికాతో జరుగుతున్న వాణిజ్య చర్చల్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఎదుర్కొన్నామన్నారు. అయినప్పటికీ తమ ప్రభుత్వం వెనకడుగు వేయలేదన్నారు. గత దశాబ్దకాలంలో దేశంలో చాలా మార్పులు వచ్చాయని, పలు సంస్కరణలు మంచి ఫలితాలను ఇచ్చాయని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతోన్న ఆర్థికవ్యవస్థల్లో భారత్ ఒకటిగా నిలిచిందని.. ప్రపంచ వేదికలపై మన ప్రాబల్యం పెరిగిందని వెల్లడించారు. మరికొన్నేళ్లలో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్ తప్పకుండా నిలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు.

ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల పార్లమెంటరీ పార్టీ భేటీ ప్రారంభమైంది. పార్లమెంట్ కార్యకలాపాలకు ముందు ఎన్డీఏ ఎంపీలు ప్రధాని నరేంద్ర మోదీ ని సన్మానించారు. భారత్‌తో ట్రేడ్ డీల్ కు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఓకే చెప్పిన నేపథ్యంలో.. ఒప్పందం కోసం ప్రధాని చేసిన కృషికి గాను ఈ సన్మానం చేశారు. పార్లమెంట్‌లో ప్రతిపక్ష, అధికారపక్ష సభ్యుల మధ్య ప్రతిష్టంభన కొనసాగుతోన్న నేపథ్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కీలక భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇందులోభాగంగా ప్రతిపక్షాల విమర్శలపై స్పందనలు, పార్లమెంట్‌లో అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రధాని మోదీ ఎంపీలకు దిశానిర్దేశం చేయనున్నారు. మరోవైపు కాంగ్రెస్ నేతలు పార్లమెంటరీ పార్టీ ఆఫీస్‌లో సమావేశమయ్యారు. సోమవారం లోక్‌సభలో ప్రతిపక్ష, అధికార పక్షాల సభ్యుల మధ్య వాగ్వాదం జరిగిన నేపథ్యంలో ఇకపై పార్లమెంట్‌లో లేవనెత్తాల్సిన ప్రశ్నలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చలు జరిపారు.

# అదానీ కేసు కోసమే మోదీ లొంగిపోయారు



- అధికార, విపక్షాలు దీనిపై వాగ్వాదం
- దీంతో స్పీకర సభను వాయిదా వేయాల్సిన పరిస్థితి
- అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం విషయంలో
- ప్రధాని మోదీపై ఒత్తిడి ఉంది
- ట్రంప్ భయపెట్టి సంతకం చేయించుకున్నారు

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ప్రధాన ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మరోసారి భారత్, చైనా సంబంధాల గురించి చేసిన వ్యాఖ్యలతో సభలో గందరగోళం నెలకుంది. దీంతో స్పీకర్ లోక్‌సభను కాసేపు వాయిదా వేశారు. అనంతరం పార్లమెంట్ వెలుపల రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. అమెరికాతో వాణిజ్య ఒప్పందం విషయంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ట్రంప్ భయపెట్టి మోదీతో సంతకం చేయించుకున్నారని, అమెరికా ఒత్తిడికి ప్రదాని లొంగిపోయారని రాహుల్ ఆరోపించారు.

'మోదీజీ ఒత్తిడిలో ఉన్నారు.. గత కొన్ని నెలలుగా నిలిచిపోయిన (అమెరికాభారత్) వాణిజ్య ఒప్పందంపై నరేంద్ర మోదీ నిన్న రాత్రి సంతకం చేశారు.. ఆయనపై తీవ్ర ఒత్తిడి ఉంది. వేల కోట్లతో క్రియేట్ చేసిన ప్రధాని ప్రతిష్ట దెబ్బతినొచ్చు' అని అన్నారు. అమెరికాలో గౌతమ్ అదానీపై కేసుతో మోదీ ఒత్తిడిలో ఉన్నారని అన్నారు. 'అమెరికాలో అదానీపై ఒక కేసు ఉంది.. అది నిజానికి మోదీజీపై కేసు.... ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో అమెరికా ఇంకా విడుదల చేయని మరిన్ని రహస్యాలు ఉన్నాయి... దాని వల్ల కూడా ఒత్తిడి ఉంది. ఒత్తిడికి ఈ రెండూ కారణం.. ప్రధాని మోదీ భయపడిపోతున్నారు.. దేశం దీన్ని అర్థం చేసుకోవాలి' అని అన్నారు.వాయిదా అనంతరం లోక్‌సభ ప్రారంభం కాగా.. విపక్ష ఎంపీలు ఆందోళన కొనసాగించారు. స్పీకర్ ఓం బిర్లాపై విసిరడంతో ఎనిమిది మంది ప్రతిపక్ష ఎంపీలను సస్పెండ్ చేశారు. వీరిలో తెలంగాణ ఎంపీ చామల కిరణ్ ఉన్నారు. బడ్జెట్ సమావేశాలు ముగిసే వరకూ ఆరుగురు ఎంపీలను సస్పెండ్ చేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. ఇదిలా ఉండగా, భారత్‌తో వాణిజ్య ఒప్పందం కుదిరినట్టు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సోషల్ మీడియాలో ప్రకటించిన సంగతి తెలిసిందే. ఒప్పందం కుదరడంతో భారత్‌పై సుంకాలను 18 శాతానికి తగ్గిస్తున్నామని, అమెరికా వస్తువులపై సున్నా సుంకాలకు భారత్ అంగీకరించిందని ట్రంప్ పేర్కొన్నారు. అయితే, భారత్‌అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. వ్యవసాయ ఉత్పత్తులకు గేట్లు తెరవడం, సుంకాలను "సున్నా"కు తగ్గించాలని కోరడం, రష్యా చమురు కొనుగోళ్లను నిలిపివేయడం వంటి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన ప్రకటనలతో సహా అనేక కీలక అంశాలపై ఆ పార్టీ పలు సందేహాలు లేవనెత్తింది. అంతేకాదు, ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణ మాదిరిగానే ఈ వాణిజ్య ఒప్పందం గురించి ట్రంప్ ప్రకటన చేశారని విమర్శించింది.

## భద్రాచలంపై పోలవరం

# బ్యాక్ వాటర్ ప్రభావం



**హైదరాబాద్, సిటీ టైమ్స్**

పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా వర్షాకాలంలో గోదావరిలో నీరు స్వేచ్ఛగా ప్రవహించదని, భద్రాచలం ఆలయం, పట్టణం ముంపునకు దారితీస్తుందని తెలంగాణ ఎప్పటినుంచో ఆందోళన వ్యక్తం చేస్తోంది. ఈ మేరకు తెలంగాణ ప్రభుత్వం సుదీర్ఘ నిరసనలు, పదే పదే చేసిన అభ్యర్థనల తర్వాత పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్స్ కింద భద్రాచలం మునిగిపోయే అవకాశాన్ని అధ్యయనం చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఎట్టకేలకు చర్యలు ప్రారంభించినట్టుగా తెలుస్తోంది.

పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌స్‌ను 150 అడుగుల స్థాయిలో నిల్వ చేస్తే వాటి ప్రభావాన్ని అధ్యయనం చేయడానికి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని పోలవరం ప్రాజెక్టు అథారిటీ(పీపీఏ) నిర్ణయించినట్టు సమాచారం. భద్రాచలం దగ్గర వరదల గురించి అధ్యయనం చేయడానికి ప్రతిపాదిత కమిటీకి సభ్యుడిని నామినేట్ చేయాలని పీపీఏ తెలంగాణ అధికారులకు లేఖ రాసింది.

పోలవరం వద్ద 150 అడుగుల వరకు నీటిని నిల్వ చేయడం వల్ల భద్రాచలం నుండి వరద నీటి సజావుగా ప్రవాహానికి ఆటంకం కలుగుతుందని తెలంగాణ నిరంతరం ఆందోళన వ్యక్తం చేస్తోంది. భద్రాచలంలోని ఎనిమిది అవుట్‌ఫాల్ రెగ్యులేటర్లలో(స్లూయిస్‌లు) మూడు 150 అడుగుల స్థాయి కంటే దిగువన ఉన్నాయి. పోలవరం బ్యాక్ వాటర్స్ కారణంగా వరద కాలంలో గోదావరిలో నీరు స్వేచ్ఛగా ప్రవహించదని, భద్రాచలం ఆలయ పట్టణం ముంపునకు దారితీయవచ్చని తెలంగాణ అధికారులు భయాన్ని వ్యక్తం చేశారు.

పోలవరం బ్యాక్ వాటర్స్ కారణంగా గోదావరిలోకి వచ్చే ఉపనదులు స్వేచ్ఛగా వరద ప్రవాహించడానికి ఆటంకం కలిగించే అవకాశం ఉంది. దీనివల్ల తెలంగాణలో వరద ప్రమాదం పెరుగుతుందని తెలంగాణ అధికారులు అనేకసార్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్య సుప్రీంకోర్టుకు చేరుకుంది. 2023లో సుప్రీంకోర్టు మునిగిపోకుండా నిరోధించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు, జల్ శక్తి మంత్రిత్వ శాఖ, కేంద్ర జల సంఘం నాలుగు సాంకేతిక సమావేశాలను నిర్వహించాయి. ఆ సమావేశాలలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా, పోలవరం బ్యాక్ వాటర్స్ వల్ల కలిగే వరదలను అంచనా వేయడానికి ఇప్పుడు వివరణాత్మక అధ్యయనం చేపడుతున్నారు. వరద తగ్గింపు, రక్షణ చర్యల ఖర్చును పోలవరం ప్రాజెక్టు అథారిటీ భరిస్తుంది. పోలవరం ప్రాజెక్ట్ పూర్తయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ పెద్ద ఎత్తున నీటి మళ్లింపును సులభతరం చేయడానికి 150 అడుగుల స్థాయి వరకు నిరంతరం నీటిని నిల్వ చేయాలని భావిస్తున్నారు. ఇది అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ల పనితీరును గణనీయంగా ప్రభావితం చేస్తుంది.గోదావరిలో వరదనీరు సజావుగా ప్రవహించలేకపోతే.. భద్రాచలం పట్టణం, ఆలయం రెండూ తీవ్రమైన ముంపు ప్రమాదాలను ఎదుర్కొంటాయని తెలంగాణ చెబుతోంది. పోలవరం ప్రాజెక్టు అథారిటీ అధ్యయనం నిర్వహించి ఒక కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించడంతో తెలంగాణ తన ప్రతినిధిగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ర్యాంక్ అధికారిని నామినేట్ చేసే అవకాశం ఉంది. అధ్యయనం ఫలితాల ఆధారంగా పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ 150 అడుగుల స్థాయికి దిగువన ఉన్న అవుట్‌ఫాల్ రెగ్యులేటర్ల వద్ద శాశ్వత పంపింగ్ ఏర్పాట్లను ఏర్పాటు చేయవలసి రావచ్చనేది కొందరి వాదన.

# కాంగ్రెస్‌లో 'బీ-ఫామ్' సెగలు

**నెట్‌వర్క్, తెలంగాణ**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బిఫామ్ కేటాయింపుల వ్యవహారం తీవ్ర ఉత్కంఠకు, పలుచోట్ల ఉద్రిక్తతలకు దారితీసింది. టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు, వారి అనుచరులు రాష్ట్రవ్యాప్తంగా నిరసనలకు దిగారు. ప్రధానంగా కొన్ని నియోజకవర్గాల్లో పరిస్థితి చేయి దాటిపోయింది.రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గాంధీ భవన్ నిరసనలకు ప్రధాన కేంద్రంగా మారింది. టికెట్లు దక్కని నేతల అనుచరులు పెద్ద ఎత్తున తరలివచ్చి ధర్నాలు చేపట్టారు. కార్యాలయం గేట్లు మూసివేసి భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల్సి వచ్చింది. కొన్ని సందర్భాల్లో కార్యకర్తలు లోపలికి దూసుకెళ్లేందుకు ప్రయత్నించడంతో తోపులాటలు జరిగాయి.



జనగామలో ఇక్కడ పొన్నాల లక్ష్మయ్యకు టికెట్ నిరాకరించడంపై ఆయన అనుచరులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలు, ఫ్లకార్డులతో భారీ నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఎల్బీనగర్లో టికెట్ ఆశించిన మధుయాష్కీ గౌడ్ వర్గీయులు, ఇతర ఆశావహుల మధ్య విభేదాలు బయటపడ్డాయి. స్థానిక నేతలు తమకు అన్యాయం జరిగిందని రోడ్లపై బైఠాయించారు. పటాన్‌చెరులో ఇక్కడ నీలం మధుకు టికెట్ ఇచ్చి మళ్ళీ వెనక్కి తీసుకోవడం (లేదా మార్పులు చేయడం) వంటి పరిణామాల వల్ల తీవ్ర గందరగోళం నెలకొంది. ఆయన అనుచరులు ఆందోళనలకు దిగారు. నాంపల్లి / ఉప్పల్లో ఈ నియోజకవర్గాల్లో కూడా అభ్యర్థుల మార్పు లేదా బిఫామ్ పంపిణీలో జాప్యంపై స్థానిక కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు.

**జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి**

మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్ల కేటాయింపుపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. జగిత్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ టికెట్ల కేటాయింపుపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. తన వర్గానికి కాకుండా ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి చెందిన కాంగ్రెస్ నేతలకు అధికంగా టికెట్లు కేటాయించారని ఆరోపించారు. ఎమ్మెల్యే సంజయ్ వర్గానికి 30 సీట్లు ఇస్తే.. తన వర్గం నేతలకు కేవలం 20 టికెట్లు మాత్రమే ఇచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు.. భారీగా జీవన్‌రెడ్డి ఇంటికి చేరుకుని తమ గోడు వెళ్లబోసుకుంటున్నారు. కొన్ని చోట్ల స్థానిక పార్టీ కార్యాలయాలను ముట్టడించారు. ప్రధాన రహదారులపై టైర్లు తగులబెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారు.పలువురు సీనియర్ నేతలు, మండల స్థాయి నాయకులు సామూహిక రాజీనామాలు చేస్తామని అధిష్టానాన్ని హెచ్చరించారు. సామాజిక సమీకరణాలు, గెలుపు గుర్రాలు, సర్వే రిపోర్టుల ఆధారంగానే బిఫామ్‌లు కేటాయించామని కాంగ్రెస్ ముఖ్య నేతలు స్పష్టం చేస్తున్నారు. అసంతృప్త నేతలతో చర్చలు జరిపి వారిని బుజ్జగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. భవిష్యత్తులో అధికారంలోకి వచ్చాక నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇస్తున్నారు.పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం వల్ల ఇలాంటి పోటీ సహజమని కొందరు విశ్లేషిస్తుంటే, ఈ నిరసనలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపుతాయేమోనని మరికొందరు ఆందోళన చెందుతున్నారు.

కోదాడలో అభ్యర్థులను కాంగ్రెస్ పార్టీ బలవంతంగా ఉపసంహరింపజేస్తోందని, ఒక మహిళా అభ్యర్థిని బురఖా ధరింపజేసి నామినేషన్ ఉపసంహరణకు తీసుకెళ్లారని ఆరోపణలు రావడంతో అక్కడ హైడ్రామా చోటుచేసుకుంది. మున్సిపల్ ఎన్నికల్లో ఒక్కో వార్డు నుంచి ముగ్గురు నుండి నలుగురు వరకు కాంగ్రెస్ ఆశావహులు నామినేషన్లు వేయడంతో ఓట్ల చీలిక భయం నెలకొంది. వీరిని బుజ్జగించేందుకు రాష్ట్ర నాయకత్వం కార్పొరేషన్ ఛైర్మన్ పదవులు ఇస్తామని హామీలు ఇస్తోంది. సంగారెడ్డి జిన్నారంలో : బీఫామ్ దక్కలేదని కాంగ్రెస్ మహిళా నేత నీలం శ్రీలత ఎంపీడీవో ఆఫీస్ ముందు బైఠాయించి ఆందోళన చేపట్టారు. స్థానిక నేతలు తనను మోసం చేశారని ఆమె ఆరోపించారు.

**సూర్యాపేటలో ఆత్మహత్యాయత్నం**

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఫామ్ వివాదం పరాకాష్టకు చేరింది. మున్సిపల్ ఎన్నికల కోసం 25వ వార్డు టికెట్ ఆశించిన కోడి శివ అనే కార్యకర్త, తనకు బీఫామ్ ఇవ్వకపోవడాన్ని నిరసిస్తూ ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేశాడు. గతంలో మాట ఇచ్చి ఇప్పుడు మొండిచేయి చూపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే 11వ వార్డు టికెట్ కోసం ఎల్గూరి ఇందిర మద్దతుదారులు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

**గద్వాల మున్సిపాలిటీలో వర్గపోరు**

జోగులాంబ గద్వాల జిల్లాలో కాంగ్రెస్ రెండు వర్గాలుగా విడిపోయింది. బీఫామ్‌ల పంపిణీలో తమ వర్గానికి అన్యాయం జరిగిందని ఒక వర్గం నేతలు ఆరోపిస్తున్నారు. ఎవరు అధికారిక అభ్యర్థో తేల్చకపోవడంతో కార్యకర్తలు గందరగోళంలో ఉన్నారు. ఇక్కడ బీఫామ్‌ల కోసం నేతలు పోటాపోటీగా ప్రయత్నిస్తుండటంతో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది.

**సిరిసిల్లలో నిరసనలు**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో కూడా బీఫామ్‌ల రచ్చ కొనసాగుతోంది. 10వ వార్డులో టికెట్ ఆశించిన నాగరాజు గౌడ్ అనే అభ్యర్థి, తనను బీఫామ్ కోసం డబ్బులు డిమాండ్ చేశారని ఆరోపిస్తూ అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. పార్టీ కోసం ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమకు కాకుండా కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యత ఇస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వద్ద వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఆశావహుల తాకిడి తగ్గడం లేదు.మేడ్చల్: హర్షవర్ధన్ రెడ్డి మద్దతుదారులు టికెట్ కోసం గాంధీ భవన్ ముందు బైఠాయించి నిరసన తెలిపారు.పాతబస్తీ: బహదూర్‌పురా, చంద్రాయణగుట్ట నియోజకవర్గాలకు చెందిన నేతలు తమకు అన్యాయం జరిగిందంటూ నినాదాలు చేశారు.చివరి నిమిషంలో అభ్యర్థులను మార్చడం. పార్టీని నమ్ముకున్న పాత నేతల కంటే, ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి బీఫామ్‌లు ఇవ్వడం.కొన్ని చోట్ల బీఫామ్‌ల విక్రయం జరుగుతోందని స్థానిక నేతలు బహిరంగంగానే ఆరోపిస్తున్నారు.

# లోక్‌సభలో గందరగోళం

## - 8 మంది కాంగ్రెస్ ఎంపీల సస్పెన్షన్

## - కాగితాలు చింపి స్పీకర్ పోడియం వైపు విసిరినందుకు

**న్యూఢిల్లీ, సిటీ టైమ్స్**

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మంగళవారం లోక్‌సభలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ప్రతిపక్ష సభ్యుల నిరసనలు, నినాదాలతో సభ హోరెత్తింది. సభా మర్యాదలకు విఘాతం కలిగించారనే ఆరోపణలతో ఎనిమిది మంది కాంగ్రెస్ ఎంపీలను ప్రస్తుత సెషన్ ముగిసే వరకు సస్పెండ్ చేస్తున్నట్లు స్పీకర్ చైర్‌లో ఉన్న దిలీప్ సైకియా ప్రకటించారు.

**అసలేం జరిగింది?**

మాజీ ఆర్మీ చీఫ్ ఎం.ఎం. నరవణే ఇంకా ప్రచురితం కాని తన 'మెమోయిర్' (జ్ఞాపకాల పుస్తకం)లో పేర్కొన్న కొన్ని ముసాయిదా అంశాలపై చర్చించాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పట్టుబట్టారు. అయితే, దీనికి స్పీకర్ అనుమతి నిరాకరించడంతో కాంగ్రెస్ సభ్యులు ఆందోళనకు దిగారు. నిరసన వ్యక్తం చేస్తూ కొందరు ఎంపీలు కాగితాలు చింపి చైర్ వైపు విసిరారు. సభ్యుల ప్రవర్తనపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు.. ఎనిమిది మంది సభ్యులను సస్పెండ్ చేయాలని కోరుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానానికి సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలపడంతో సస్పెన్షన్ ఖరారైంది. అనంతరం సభను రోజంతా వాయిదా వేశారు.

**సస్పెండైన ఎంపీల జాబితా:**

మాణికం ఠాగూర్, సి. కిరణ్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ పడోలే, హిబి ఈడెన్, డీన్ కురియకోస్, ఎస్. వెంకటేశన్, గుర్జీత్ సింగ్ ఔజ్లా, అమరీందర్ సింగ్ రాజా వారింగ్

**గాంధీ విగ్రహం వద్ద నిరసన**

తమ పార్టీ సభ్యులపై తీసుకున్న చర్యను ఖండిస్తూ రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్ ఆవరణలో నిరసన చేపట్టారు. ప్రభుత్వం గొంతు నొక్కే ప్రయత్నం చేస్తోందని, చర్చకు అవకాశం ఇవ్వకుండా సస్పెన్షన్లతో భయపెట్టాలని చూస్తోందని వారు ఆరోపించారు.






# బాడీలో రక్తసరఫరా తగ్గితే నడిచేటప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయి, పట్టించుకోకపోతే పెద్ద సమస్యలు తప్పవ్

శరీరానికి పోషకాలు, ఆక్సీజన్‌ని పంపిణీ చేయడానికి రక్తప్రసరణ చాలా ముఖ్యమైంది.ఇది తగ్గితే మన బాడీకి సరైన పోషకాలు అందవు. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. ముఖ్యంగా కాళ్ళలో రక్తసరఫరా తగ్గినప్పుడు కాళ్ళు తిమ్మిర్లు రావడం, పిక్కలు పట్టేయడం వంటివి జరుగుతాయి. కాళ్ళలో రక్తప్రసరణ సరిగ్గా లేకపోవడానికి ఎన్నో కారణాలు ఉంటాయి. ధమనులు ఇరుగ్గా మారడం, రక్తం గడ్డకట్టడం, బలహీనమైన సిరలు, ఇవి రక్తప్రవాహానికి ఆటంకంగా మారతాయి. ప్రసరణ సమస్యల్ని తగ్గించాలంటే ముందుగా సమస్యని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. లేదంటే ఇది ఫ్యూచర్‌లో పెద్ద పెద్ద సమస్యలుగా మారతాయి. కాళ్ళపై మాత్రమే కాకుండా ఇతర అవయవాలని కూడా దెబ్బతీస్తుంది. కాబట్టి, సమస్యని ముందుగా గుర్తించడం, కారణాలని కనుక్కోవడం చాలా ముఖ్యం.



**రక్తసరఫరా తగ్గడానికి కారణాలు**

**వయసు**
వయసు పెరిగిన వృద్ధులలో ఎక్కువగా ఈ సమస్య వస్తుంది.

**అథెరోస్కెరోసిస్**
ధమనులు గట్టిపడడ్డం వల్ల అథెరోస్కెరోసిస్, ప్రసరణ సమస్యలకి ప్రధాన కారణం. దీనిని పట్టించుకోకుండా వదిలేస్తే పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌గా మారుతుంది

**పర్యావరణ, జన్యుపరమైన అంశాలు**
మనం చల్లని వాతావరణంలో ఉంటున్నా కూడా సమస్య వస్తుంది. దీనికి కారణం రక్తనాళాలు కుదించుకుని పోతాయి. ప్రసరణ జరగ్గా ఉండదు. కొంతమందికి జన్యుపరంగా సమస్య వస్తుంది.

**డీప్ వెయిన్ థ్రాంబోసిస్**
డీప్ వెయిన్ థ్రాంబోసిస్, లోతైన సిరల్లో రక్తం రక్తం గడ్డకట్టే రకం అంటే కాళ్ళు కింద భాగంలో తొడల్లో రక్తం గడ్డ కట్టడం.

**డయాబెటిస్**
షుగర్ ఉన్నవారికి రక్తప్రసరణ సరిగా ఉండదు. మూత్రపిండాల వ్యాధి, గుండె సమస్యలు, స్ట్రోక్ వంటి సమస్యలకి కారణమవుతుంది.




**ఎక్కువసేపు కూర్చోవడం, నిల్చోవడం**
సరిలేని లైఫ్‌స్టైల్ కారణంగా రక్తప్రసరణ సరిగ్గా ఉండదు. ఎక్కువసేపు కూర్చోవడం, నిలబడడం వల్ల రక్తప్రసరణ నెగెటీవ్‌గా ఉంటుంది.

**ఊబకాయం**
అధిక బరువు ఉన్నా ఎముకలు, కీళ్ళ సమస్యలు వస్తాయి.

**ధూమపానం**
ధూమపానం కారణంగా రక్తప్రసరణ తగ్గుతుంది.

**సిరల లోపం**
సిరల లోపం ఉంటే రక్తం గుండెకి తిరిగి రావడానికి బదులుగా సిరల్లో పేరుకుపోతుంది.



**రక్తప్రసరణ తగ్గితే కనిపించే లక్షణాలు**
- సిరల వాపు, ధమనుల వాపు
- కాళ్ళు, పాదాలు బరువుగా మారడం
- చర్మ రంగు మారడం
- కాళ్ళు, పాదాల వాపు
- చర్మ కమిలిపోయినట్లుగా మారడం
- పుండ్లు
- కడుపునొప్పి, అసౌకర్యం
- కాళ్ళు, పాదాలకి రెస్ట్ లేకపోవడం
- తిమ్మిరి, జలదరింపు
- కాళ్ళ నొప్పులు
- కాళ్ళు, పాదాలపై వెంట్రుకలు పెరగకపోవడం
- కాళ్ళ గోళ్లు లేట్‌గా పెరగడం
- సడెన్‌గా కాళ్ళ నొప్పి, వాపు, ఛాతీ నొప్పి, తలతిరగడం

ఇలాంటి లక్షణాలు ఉంటే డాక్టర్ దగ్గరికి వెంటనే వెళ్లడం మంచిది. దీంతో ముందుగా వచ్చే ప్రమాదాలను అడ్డుకోవచ్చు.

**ట్రీట్‌మెంట్**
రక్తప్రసరణ తగ్గడానికి ట్రీట్‌మెంట్ అనేది మీకు ఉన్న సమస్యపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు మెడిసిన్స్‌తో సమస్య తగ్గుతుంది. సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే యాంజియోప్లాస్టి, బైపాస్ సర్జరీ వంటివి చేస్తారు. ముందుగా టెస్ట్ సమస్యని అర్థం చేసుకుని దాని ప్రకారం ట్రీట్‌మెంట్ ఉంటుంది. ట్రీట్‌మెంట్ చేయకుండా సమస్య దానంతట అది తగ్గదు. దీని వల్ల మరిన్ని సమస్యలు వస్తాయి. కాళ్ళకి ఏదైనా గాయమైతే తగ్గడానికి టైమ్ పడుతుంది. కాబట్టి, ముందుగానే అలర్ట్ అయి డాక్టర్‌ని కలవడం మంచిది.

**వాస్కులర్ ట్రీట్‌మెంట్**
కొంతమందికి యాంజియోప్లాస్టి, బైపాస్ సర్జరీ అవసరముంటాయి. వీటిని ఎప్పటికీ నిర్లక్ష్యం చేయొద్దు. దీని వల్ల రక్తప్రవాహం మెరుగ్గా మారి, లక్షణాలు తగ్గుతాయి. అదే విధంగా, ట్రీట్‌మెంట్ తర్వాత రెగ్యులర్‌గా డాక్టర్‌తో చెక్ చేసుకోవడం మంచిది. దీని వల్ల సమస్యని ముందుగానే కనిపెట్టొచ్చు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయడం వల్ల సమస్యని దూరం చేసుకోవచ్చు.

**సమస్య రాకుండా జాగ్రత్తలు**
రెగ్యులర్‌గా వర్కౌట్ చేయాలి. కాళ్ళని ఎత్తులో ఉంచాలి. మనకి సౌకర్యన బట్టలు వేసుకోవడం. సిగరెట్ స్మోకిగ్ తగ్గించడం, హెల్దీ వెయిట్ మెంటెయిన్ చేయాలి. రెగ్యులర్ వర్కౌట్ మంచిది. హెల్దీ బరువుని మెంటెయిన్ చేస్తే రక్తంలో షుగర్.

# అది నా వ్యక్తిగత విషయం



త్వరలోనే పెళ్లి పీటలెక్కబోతుందంటూ నటి మృణాల్ ఠాకూర్ వరుసగా వార్తల్లో నిలుస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ వార్తలను మృణాల్ ఖండించింది. సిద్ధాంత్ చతుర్వేది ఆమె జంటగా నటించిన చిత్రం 'దో దివానే సెహర్ మే'. ఈ సినిమా ఈ నెల 20న విడుదలకానున్న సందర్భంగా ప్రచారంలో భాగంగా పాల్గొన్న ఓ ఇంటర్వ్యూలో దీనిపై స్పందించింది మృణాల్. ప్రేమికుల రోజున మీ వివాహమంటూ సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వార్తలపై మీ స్పందనేంటి.. అనే ప్రశ్నకు "నన్ను ఎవరూ పిలవలేదు ఆ పెళ్లికి. నేను ఈ రూమర్స్ అన్నీ చూస్తూ చాలా నవ్వుకుంటున్నాను. ఇలాంటివి సృష్టిస్తున్న వాళ్లందరికీ థ్యాంక్స్. మీరంతా నా కోసం ఫ్రీ పీఆర్ చేస్తున్నారు. దీనిపై నేను చెప్పాలనుకుంటున్నదేంటంటే.. మీరు అనుకుంటున్నట్లు అది నిజం కాదు. కావాలంటే ఫిబ్రవరి 14న మీరే చూస్తారు. నేను పెళ్లి చేసుకుంటే ఆ వార్తని శ్రీ గణేశుడితో పాటు అభిమానులతోనూ తప్పకుండా పంచుకుంటాన"ని మృణాల్ చెప్పుకొచ్చింది.

ఇప్పుడు మీ జీవితంలో ప్రేమ ఉందా? అనే ప్రశ్నను మృణాల్ 'అది వ్యక్తిగత ప్రశ్న' అంటూ చిరునవ్వుతో దాటవేసింది. గతంలోను మృణాల్ ఓ ఇంటర్వ్యూలో తన మాజీ ప్రేమికుడి గురించి ప్రస్తావించింది. తనది దూకుడు స్వభావమని, నటించడం అతనికి ఇష్టంలేదని చెప్పడంతో బ్రేకప్ చెప్పినట్టు తెలిపింది. అతను పెరిగిన కుటుంబ వాతావరణం వల్ల తన మనస్తత్వం అలా ఉందని అతని తప్పేం లేదని.. భవిష్యత్తులో పిల్లలు కూడా అదే భావనలతో పెరుగుతారని విడిపోయామని పంచుకుంది. ఈ నిర్ణయం పట్ల తను ఏ మాత్రం బాధపడలేదని వెల్లడించింది.

# 'డీ 55'లోకి సాయిపల్లవికి స్వాగతం

'రౌడీ బేబీ..' అంటూ 'మారి 2' చిత్రంలో కలిసి నటించి హిట్ జోడీ అనిపించుకున్నారు హీరో ధనుష్, సాయిపల్లవి. ఇప్పుడీ కలయికను మరోసారి తెరపై చూడాలనుకుంటున్న అభిమానులకు తీపి కబురు వినిపించింది చిత్రబృందం. ధనుష్ ప్రధాన పాత్రలో 'డీ 55' (వర్కింగ్ టైటిల్) అనే సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో ఓ కథానాయికగా శ్రీలీల నటిస్తున్నట్లు ఇటీవలే వెల్లడించింది చిత్రబృందం. తాజాగా ఈ చిత్రంలో మరో నాయికగా సాయిపల్లవిని ఎంపిక చేశారు. సోమవారం ఈ విషయాన్ని తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఫొటోల్ని పంచుకున్నాయి చిత్రవర్గాలు. "ఆమె సౌందర్యానికి, బలానికి ప్రతీక. అందరి అభిమాన తార సాయిపల్లవికి 'డీ 55' ప్రాజెక్ట్‌లోకి స్వాగతం" అనే వ్యాఖ్యల్ని జోడించింది. సాయి అభయంకర్ సంగీతమందిస్తున్నారు.





# 20ఏళ్లు గుర్తుండాలని...!



'కపుల్ ఫ్రెండ్లీ' తన కెరీర్‌లోనే గుర్తుండిపోయే చిత్రమవుతుందని హీరో సంతోశ్ శోభన్ అన్నారు. ఎంతో నిజాయతీగా రూపొందించిన ప్రేమకథా చిత్రమిదని.. ఇందులోని శివ, మిత్ర పాత్రలు అందర్నీ నవ్వించడంతో పాటు కదిలించి, ఏడిపిస్తాయని తెలిపారు. ఆయన.. మానస వారణాసి జంటగా నటించిన ఈ చిత్రాన్ని అశ్విన్ చంద్రశేఖర్ తెరకెక్కించారు. యూవీ క్రియేషన్స్ సమర్పణలో పి.అజయ్ కుమార్ రాజు నిర్మించారు. ఇది ఈ నెల 14న తెలుగు, తమిళంలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే సోమవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. ఈ సందర్భంగా హీరో సంతోశ్ శోభన్ మాట్లాడుతూ.. "నేను కావాలనే చిన్న గ్యాప్ తీసుకున్నా. ఈసారి నేను చూపించబోయే కథ ఇరవై ఏళ్ల పాటు గుర్తుండిపోవాలనుకుని ఈ సినిమా చేశా. దీంట్లో నేను శివగా కనిపిస్తా. నా పాత్ర మూడు భిన్నమైన లుక్స్‌లో కనిపిస్తుంది. మిత్ర పాత్రను మానస పోషించింది. మా రెండు పాత్రలు చెన్నైలో కలిసి చేసిన ప్రయాణం ఏ తీరం చేరిందన్నది ఆసక్తికరం" అన్నారు.

# ప్రేక్షకుల భావోద్వేగం

అభినవ్ శౌర్య, నరసింహ, అనుశ్రీ, రఘు కుంచె ప్రధాన పాత్రధారులుగా నటించిన చిత్రం 'దేవగుడి'. బెల్లం రామకృష్ణా రెడ్డి స్వీయ దర్శకత్వంలో నిర్మించారు. ఇది ప్రస్తుతం థియేటర్లలో సందడి చేస్తున్న నేపథ్యంలో ఇటీవల హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాత రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. "మా చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. కొందరు ప్రేక్షకులు సినిమా చూసి భావోద్వేగానికి గురవుతున్నారు. ఎలాంటి సాగదీత లేకుండా బిగి సడలని స్క్రీన్‌ప్లేతో కథ థ్రిల్‌ని పంచిందంటున్నారు" అన్నారు.

"మంచి కంటెంట్ ఉంటే చిన్న చిత్రాల్ని కూడా ఆదరిస్తామని తెలుగు ప్రేక్షకులు మా చిత్ర విజయంతో మరోసారి నిరూపించారు. నటుడిగా నాకెంతో తృప్తినిచ్చిన చిత్రమిది. దీంట్లో నేను పోషించిన వీరారెడ్డి పాత్ర నాకెంతో ప్రత్యేకం" అన్నారు నటుడు రఘు కుంచె.



# అపోలో ఆసుపత్రి వద్ద రామ్ చరణ్ అభిమానుల రచ్చ..

## భయాందోళనకి గురైన క్లీంకార

సెలబ్రిటీలపై అభిమానుల ప్రేమ కొన్నిసార్లు హద్దులు దాటుతోంది. ఇటీవల పలువురు సినీ తారలు అభిమానుల హడావుడితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఘటనలు పెరుగుతున్నాయి. నిధి అగర్వాల్, సమంతతో పాటు కోలీవుడ్ స్టార్ విజయ్‌కి కూడా విచిత్ర అనుభవం ఎదురైన సంగతి తెలిసిందే. తాజాగా హైదరాబాద్‌లోని అపోలో ఆసుపత్రి వద్ద మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ విషయంలోనూ ఇలాంటి పరిణామం చోటుచేసుకుంది. రామ్ చరణ్–ఉపాసన దంపతులకు ఇటీవల కవలలు జన్మించిన విషయం తెలిసిందే. ఒక బాబు, ఒక పాప పుట్టినట్లు మెగాస్టార్ చిరంజీవి స్వయంగా ప్రకటించగా, మెగా కుటుంబంలో ఆనంద వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో తన భార్య ఉపాసనను, నవజాత శిశువులను చూసేందుకు రామ్ చరణ్ తన పెద్ద కుమార్తె క్లీంకారతో కలిసి అపోలో ఆసుపత్రికి చేరుకున్నారు.

అయితే చరణ్ కారు ఆసుపత్రి వద్దకు చేరుకోగానే వందలాది మంది అభిమానులు ఒక్కసారిగా అక్కడికి చేరుకుని హడావిడి సృష్టించారు. సెల్ఫీలు తీసుకోవాలనే ఉత్సాహంలో కారు చుట్టూ గుమిగూడి, ఆయన కిందకు దిగేందుకు కూడా వీలు లేకుండా చేశారు. ఆ సమయంలో చరణ్ చేతిలో చిన్నారి క్లీంకార ఉండటంతో పరిస్థితి మరింత ఆందోళనకరంగా మారింది. అభిమానుల గోల, తొక్కిసలాటను చూసి క్లీంకార భయపడినట్లు వీడియోల్లో కనిపించింది.

చరణ్ కూడా కాస్త అసహనంగా కనిపించినట్లు సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.ఆసుపత్రి గేటు నుంచి లోపలికి వెళ్లే కేవలం అర నిమిషం వ్యవధిలోనే అభిమానుల హడావిడి తీవ్ర స్థాయికి చేరింది.

కొంతమంది అభిమానులు క్లీంకార ఫోటోలు తీసేందుకు ప్రయత్నించగా, చిన్నారి ప్రైవసీని గౌరవించాలని, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేయొద్దని చరణ్ విజ్ఞప్తి చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



Printed, Published and Owned by **B. PRAMOD KUMAR**, B258, Phase1, Vanasthalipuram, Hyderabad 70. Printed at Garuda Printers, Plot No.91, Sri Ramnagar Colony, Kharmanghat, Hyderabad500035, Telangana. Published at H.No. B258, Phase1, Vanasthalipuram, Hyderabad500070, Telangana. Editor : **N.Ramakrishna Reddy**, email: citytimestd@gmail.com, **RNI: APTEL/2001/5896**